జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | సోమవారం 18 మే 2026 | సంపుటి : 01 | సంచిక :115 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పర్యాటకం.. ఏపీ పురోగతి



- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చేలా రోడ్ మ్యాప్
- జగ్గన్నతోట ప్రభల ఉత్సవంతో వెల్లివిరిసిన సాంస్కృతిక శోభ
- ఏపీ పర్యాటకానికి నీతి ఆయోగ్ కితాబు

**అమరావతి**

పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ ఎంతో పురోగతి సాధిస్తోంది. భవిష్యత్తులో మరింత పర్యాటక శోభ కల్గించేలా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి జరిగేలా ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను తయారు చేసింది. టూరిజం అభివద్ధితో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా... యువతకు ఉద్యోగ––ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా పక్కా ప్రణాళికతో టూరిజం శాఖ వ్యవహరిస్తోంది. అన్ని ఇజంలు పక్కకు పోతాయని... టూరిజమే మిగులుతుందనే మాటను వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతూ ఉంటారు. ఇదే థియరితో పర్యాటకాభివద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ టూరిజం అభివద్ధికి విలువైన సలహాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ అద్భుతమైన పర్యాటక - మిగతా3లో



## 11శతాబ్దం నాటి చోళ వారసత్వ సంపద తిరిగి భారత్‌కు

- ప్రధాని మోదీకి అప్పగించిన నెదర్లాండ్స్
- నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు విజయవంతంగా తిరిగి రానున్న చోళ రాగి ఫలకాలు
- "ప్రతి భారతీయుడికి ఇది ఒక ఆనందకరమైన క్షణం!
- ఇతర దేశాలు దొంగిలించిన వారసత్వ సంపదను తిరిగి పొందే విషయంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా సాధిస్తున్న విజయాలకి ఇది నిదర్శనంగా నిలిచింది
- ఇదిలా ఉండగా భారత్, నెదర్లాండ్స్ దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి

## 'ఆంధ్రా ప్యారిస్'పై ప్రభుత్వం ఫోకస్



- మారుతున్న మూడు కాలువల రూపురేఖలు
- ఆంధ్రా ప్యారిస్‌గా గుర్తింపు పొందిన తెనాలి
- ప్యారిస్‌లో మాదిరి ఈ ప్రాంతంలోనూ మూడు కాలువలు ప్రవాహం
- బోట్ షికారు అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనలో ప్రభుత్వం

## కేరళ కొత్త మంత్రివర్గం ఖరారు!

- ప్రమాణ స్వీకారానికి ముందే ప్రకటించిన సతీశన్
- కేరళలో సోమవారం కొలువుదీరనున్న యూడీఎఫ్ ప్రభుత్వం
- సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్న వీడీ సతీశన్
- హాజరుకానున్న ఖర్గే, రాహుల్, ప్రియాంక, ఇతర సీనియర్ నేతలు
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా హాజరయ్యే అవకాశం






## బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాలే టార్గెట్

- తగ్గేదే లే అనే రేంజులో మహిళలు, ఫ్రెషర్స్ పోటీ
- మెరుగైన వేతనం, మంచి జాబ్ కోసం వలసలకూ రెడీ
- సుదూరాల్లోని ఉద్యోగాల కోసమూ దరఖాస్తుల వెల్లువ
- తగ్గేదే లే అనే రేంజులో మహిళలు, ఫ్రెషర్స్ పోటీ
- టైర్–2 నగరాల్లోనూ అపార ఉద్యోగ అవకాశాలు



## నిర్మాణ దశలోనే అమరావతి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది

- స్ఫూర్తిదాయక గాథలను పంచుకున్న లోకేశ్
- అమరావతి క్వాంటం వ్యాలీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందన్న లోకేశ్
- ఎక్స్ వేదికగా స్ఫూర్తిదాయక గాథలను పంచుకున్న మంత్రి
- క్వాంటం నిర్మాణంలో యువత కృషి అభినందనీయమని కితాబు

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణ దశలోనే, భవిష్యత్తు కోసం కలలు కనే నూతన సృష్టికర్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు తదితరులను ఆకర్షిస్తోందని ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమరావతిపై ఉన్న నమ్మకానికి, మన ప్రతిష్టాత్మక లక్ష్యాలకు, ఉజ్వల భవిష్యత్తుకు ఇదొక శక్తివంతమైన సందేశమని మంత్రి అభిప్రాయపడ్డారు. - మిగతా3లో

## ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

- ఏపీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశం: సీఎం చంద్రబాబు
- ప్రపంచస్థాయి క్వాంటం వ్యవస్థ దిశగా మరో ముఖ్యమైన అడుగు
- దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు
- ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పోస్టు



**అమరావతి**

ప్రపంచ టెలీకమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ స్థితిస్థాపకత దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తోందని ట్వీట్ చేశారు. ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్' ప్రారంభోత్సవం తర్వాత, అమరావతి క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు, దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ - మిగతా3లో

## రష్యాపై భారీ డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి



- భారతీయ కార్మికుడితో సహా నలుగురు మృతి
- రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది
- భారతీయ కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి కంపెనీ యాజమాన్యం, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తోంది'



## మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి

- ప్రధానిని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- "నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది
- మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు



## బంగాల్‌లో చక్రం తిప్పిన ఆర్ఎస్ఎస్

- కమల వికాసానికి సంఘ్ పక్కా వ్యూహం.. పెద్దసంఖ్యలో ఆర్ఎస్ఎస్ శాఖల ఏర్పాటు
- బంగాల్‌లో బీజేపీ విక్టరీలో ఆర్ఎస్ఎస్‌దే కీలక పాత్ర
- టర్నింగ్ పాయింట్లుగా మారిన ఆర్ఎస్ఎస్ చీఫ్ 2025 పర్యటనలు
- ఇంటింటి ప్రచారం నుంచి సోషల్ మీడియా దాకా అన్నింటా ఆర్ఎస్ఎస్ వాణి

# 11శతాబ్దం నాటి చోళ వారసత్వ సంపద తిరిగి భారత్‌కు



భారతదేశం అద్భుత దౌత్య, సాంస్కృతిక విజయాన్ని సాధించింది. 11వ శతాబ్దానికి చెందిన చారిత్రక 'చోళ రాగి ఫలకాలను' నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు విజయవంతంగా తిరిగి తీసుకురానుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, డచ్ ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్ సమక్షంలో శనివారం జరిగిన ఒక ఉన్నత స్థాయి కార్యక్రమంలో ఈ కళాఖండాలను అధికారికంగా తిరిగి అప్పగించారు. ఈ క్రమంలోనే నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. 19వ శతాబ్దం మధ్యకాలం నుంచి ఈ అసాధారణమైన రాగి ఫలకాలను జాగ్రత్తగా భద్రపరిచిన లైడెన్ విశ్వవిద్యాలయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత్-నెదర్లాండ్స్ మధ్య బలపడుతున్న వ్యూహాత్మక, సాంస్కృతిక సంబంధాలకు ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలిచింది.

మరోవైపు వారసత్వ సంపదను తిరిగి పొందడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "ప్రతి భారతీయుడికి ఇది ఒక ఆనందకరమైన క్షణం! 11వ శతాబ్దానికి చెందిన చోళుల రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి భారతదేశానికి తిరిగి రానున్నాయి. ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేను పాల్గొన్నాను. చోళుల రాగి ఫలకాల్లో 21 పెద్ద ఫలకాలు, 3 చిన్న ఫలకాలు ఉన్నాయి. వీటిపై ఎక్కువగా ప్రపంచంలోని అత్యంత అందమైన భాషల్లో ఒకటైన తమిళంలోని రచనలు ఉన్నాయి. ఇవి రాజేంద్ర చోళుడు × తన పూర్వీకులు తండ్రి, మొదటి రాజరాజ చక్రవర్తి చేసిన మౌఖిక వాగ్దానాన్ని అధికారికంగా నెరవేర్చడానికి సంబంధించినవి. అవి చోళుల గొప్పతనాన్ని కూడా చాటిచెబుతాయి. భారతదేశంలో చోళులు, వారి సంస్కృతి, సముద్రయాన పరాక్రమం పట్ల ఎంతో గర్వపడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

ఇవి నెదర్లాండ్స్‌లో లైడెన్ ఫలకాలుగా, భారతదేశంలో అనైమంగళం రాగి ఫలకాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ ప్రాచీన శాసనాలను తిరిగి తీసుకురావాలని భారత్? 2012 నుంచి అవిశ్రాంతంగా ప్రయత్నిస్తోంది. సుమారు 30 కిలోగ్రాముల బరువున్న ఈ 21 రాగి ఫలకాలు, చోళ సామ్రాజ్య అధికారిక రాజముద్రను కలిగిన ఒక భారీ కంచు ఉంగరంతో ఉంది. ఇది భారత సరిహద్దుల వెలుపల ఆ రాజవంశానికి సంబంధించిన అత్యంత కీలకమైన ఆధారాల్లో ఒకటిగా నిలుస్తుంది. ఈ గ్రంథాలు సంస్కృతం, తమిళం రెండింటిలోనూ ఉన్నాయి. ఇతర దేశాలు దొంగిలించిన వారసత్వ సంపదను తిరిగి పొందే విషయంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా సాధిస్తున్న విజయాలకి ఇది నిదర్శనంగా నిలిచింది. ఇదిలా ఉండగా భారత్, నెదర్లాండ్స్ దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి. ఈ మేరకు ఆ దేశ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్ మధ్య చర్చల సందర్భంగా రక్షణ, కీలక ఖనిజాలు, ఇతర రంగాల్లో కలిపి ఇరు దేశాలు 17 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. చర్చల సందర్భంగా ఇరు దేశాల ప్రధానమంత్రులు పశ్చిమాసియాలో పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్లోబల్ ఎనర్జీ సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు ఆటంకాల వల్ల ఈ ప్రాంతం సహా ప్రపంచంపై పడే తీవ్ర ప్రభావాలపై సమాలోచనలు జరిపారు. హర్మూజ్ జలసంధి నుంచి నౌకాయాన స్వేచ్ఛ, అంతర్జాతీయ వాణిజ్య ప్రవాహం కొనసాగాలని మోదీ, జెట్టెన్ పిలుపునిచ్చారు. ఎలాంటి నియంత్రణ చర్యలనైనా వ్యతిరేకించాలని, ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలకు తమ మద్దతును కొనసాగించాలని ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్‌లో తాజా పరిస్థితి, రష్యాతో కొనసాగుతున్న ఘర్షణ, ప్రాంతీయ భద్రతా పరిణామాల గురించి కూడా ఇరువురు నేతలు చర్చించారు. చర్చలు, దౌత్యం ద్వారా ఉక్రెయిన్‌లో శాశ్వతమైన శాంతిని సాధించే ప్రయత్నాలకు మద్దతు కొనసాగించాలని పేర్కొన్నారు. అటు నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో కలిసి ఆదివారం అఫ్లూయిట్‌డైక్ డ్యామ్‌ను ప్రధాని మోదీ సందర్శించారు.

# బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాలే టార్గెట్

మెరుగైన వేతనం, బంగారు భవిష్యత్తునిచ్చే బ్లూ కాలర్, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం స్వస్థలాల నుంచి వలస వెళ్తున్న భారతీయ మహిళలు, ఫ్రెషర్స్ సంఖ్య గణనీయంగా పెరిగింది. 2025 జనవరి - ఏప్రిల్ నాటితో పోలిస్తే, 2026 జనవరి - ఏప్రిల్‌లో ఈ జాబ్స్ కోసం ఇతర నగరాలకు వలస వెళ్లిన మహిళలు, ఫ్రెషర్స్ సంఖ్య 31.4 శాతం మేర పెరిగింది. స్వస్థలాల్లో (స్థానికంగా) ఉద్యోగాల కోసం మహిళలు, ఫ్రెషర్స్ నుంచి వచ్చే దరఖాస్తుల సంఖ్యలో మాత్రం వృద్ధి రేటు 20.2 శాతమే ఉంది. అంటే స్వస్థలాల్లోని ఉద్యోగ ఖాళీల కంటే సుదూర నగరాల్లోని ఉద్యోగ ఖాళీలకే భారతీయ మహిళలు, ఫ్రెషర్స్ నుంచి ఎక్కువ జాబ్ అప్లికేషన్లు అందుతున్నాయి. ఈవివరాలతో బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల భర్తీ సంస్థ 'వర్క్ ఇండియా' ఒక అధ్యయన నివేదికను విడుదల చేసింది.

**నాడు 65 లక్షల దరఖాస్తులు - నేడు 86 లక్షల దరఖాస్తులు**

వర్క్ ఇండియా ప్లాట్‌ఫామ్‌పై 2026 జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం 3.5 కోట్లకుపైగా దరఖాస్తులు వచ్చాయి. వాటి సమాచారం ఆధారంగానే ఈ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం, స్వస్థలాలకు దూరంగా భారత్‌లోని వివిధ నగరాలలో ఉన్న బ్లూ కాలర్, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం 2025 జనవరి - ఏప్రిల్‌లో 65 లక్షల మందే అప్లై చేయగా, 2026 జనవరి - ఏప్రిల్‌లో ఏకంగా 86 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఈ లెక్కన దేశంలోని ఒక నగరం నుంచి మరొక నగరానికి వలస వెళ్లి పని చేసే కార్మికుల సంఖ్య అనేది, స్థానిక కార్మికుల సంఖ్య కంటే 1.5 రెట్లు వేగంగా పెరుగుతోంది.

**బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాలంటే?**

బ్లూ కాలర్ ఉద్యోగం అంటే శారీరక శ్రమతో కూడినది. ఈ పనులను ఫ్యాక్టరీలు, నిర్మాణ రంగాలు, మైదానాల్లో చేస్తారు. గ్రే కాలర్ ఉద్యోగం అంటే వైట్ కాలర్, బ్లూ కాలర్ రంగాల కలయికతో కూడిన పని. ఆఫీసు పనులతో పాటు శారీరక శ్రమతోనే కూడిన జాబ్స్ ఇందులో భాగంగా ఉంటాయి.

**'వర్క్ ఇండియా' నివేదికలోని కీలక అంశాలు**

వర్క్ ఇండియా ప్లాట్‌ఫామ్‌లోని ప్రతీ నలుగురు ఉద్యోగులలో దాదాపు ఒకరు (24.1 శాతం) ఇప్పుడు(2026 జనవరి - ఏప్రిల్) తమ స్వస్థలం వెలుపల ఉద్యోగ అవకాశాల కోసం




చురుగ్గా వెతుకుతున్నారు. ఏడాది క్రితం (2025 జనవరి - ఏప్రిల్) ఈ రకం ఉద్యోగార్థుల సంఖ్య 22.5 శాతమే ఉండేది. సుదూర ప్రాంతాలు, నగరాల్లో బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలు జరిగినా గతంలో మహిళలు చాలా తక్కువగా అప్లై చేసేవారు. పెద్దసంఖ్యలో పురుషులే దరఖాస్తులు సమర్పించేవారు. కానీ ఇప్పుడు సీన్ మారింది. మెరుగైన వేతనమిచ్చే అత్యుత్తమ బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం స్వస్థలాలను వదిలి వెళ్లేందుకు మహిళలు చొరవ చూపుతున్నారు. ఇది అత్యంత కీలక సానుకూల పరిణామం. ఈ పరిణామం బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల భర్తీలో లింగపరమైన అంతరాన్ని తగ్గించేందుకు దోహదం చేయనుంది.

ఉద్యోగాల మార్కెట్‌లో ఓవరాల్‌గా బ్లూ కాలర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే మొత్తం అభ్యర్థుల సంఖ్య 2026 జనవరి - ఏప్రిల్‌లో సగటున 22.7 శాతం మేర పెరిగింది. ఈ పెరుగుదలను సంఖ్యా పరంగా చూస్తే, స్వస్థలాలను వదిలేసి వేరే నగరాలకు వలస వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్న బ్లూ కాలర్ కార్మికుల సంఖ్య చాలా భారీగా ఉంటుంది.

స్వస్థలాలకు దూరంగా ఇతర ప్రాంతాలు, నగరాల్లోని ఉద్యోగాల కోసం అనుభవజ్ఞులైన ఉద్యోగులు సమర్పించే దరఖాస్తులు 5 శాతం పెరగగా, ఫ్రెషర్స్ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా 11 శాతం పెరిగింది.

ఆఫీస్ వర్క్స్, సేల్స్, హెల్త్ కేర్ వంటి ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేసే బ్లూ కాలర్, గ్రే కాలర్ కార్మికుల సంఖ్య ఈ సంవత్సరం పెరిగింది. మెరుగైన వేతనాలు, మంచి పని వాతావరణం కోసమే కార్మికులు స్వస్థలాలను వదిలి వెళ్లేందుకూ సిద్ధపడుతున్నట్లు వర్క్ ఇండియా తెలిపింది.

తయారీ, డెలివరీ, డ్రైవింగ్, ఆటోమొబైల్, గృహ కార్మికులు వంటి విభాగాల జాబ్స్ దూర ప్రాంతాల్లో ఉన్నా ఎక్కువ మంది దరఖాస్తులు సమర్పిస్తున్నారు. చాలా దశాబ్దాలుగా భారత ప్రజలు ఈ రకం ఉద్యోగాల కోసమే స్వస్థలాలను వదిలి, దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళుతున్నారు.

**టైర్-2 నగరాల్లోనూ అపార అవకాశాలు**

భారత్‌లో ఉద్యోగ అవకాశాలు అనేవి సాంప్రదాయ మెట్రో నగరాలకు మించి విస్తరిస్తూనే ఉన్నాయని వర్క్‌ఇండియా నివేదిక తెలిపింది. అహ్మదాబాద్, జైపూర్, కోయంబత్తూర్, ఇండోర్, లఖ్‌నవూ వంటి నగరాల్లో నియామకాలు పెరుగుతున్నాయి. వేతన వ్యత్యాసాలు, పెరుగుతున్న ఇంటి ఖర్చులు, జీవన నాణ్యత వంటి అంశాలకు కార్మికులు ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో మెట్రో నగరాల్లోనే ఎక్కువ జీతాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు టైర్-2 నగరాల్లోని పరిశ్రమలు, స్టార్టప్‌లు కూడా మెరుగైన, పోటీతత్వంతో కూడిన వేతనాలను ఇస్తున్నాయి. అందువల్లే ఇప్పుడు దేశంలోని టైర్-2 నగరాల్లోని సంస్థలకూ దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.

**మహిళలు, ఫ్రెషర్స్ కూడా రెడీ**

"గతంలో వలస అనగానే పురుషులే గుర్తుకొచ్చేవారు. కానీ ఇప్పుడు మహిళలు, ఫ్రెషర్స్ కూడా మెరుగైన జాబ్స్ కోసం వలస బాట పడుతున్నారు. గతంలో మెట్రో నగరాల్లోనే జాబ్ అవకాశాలు ఉండేవి. ఇప్పుడు టైర్ 2 నగరాల్లోనూ భారీ శాలరీలతో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. ప్రత్యేకించి బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగ విభాగాల్లో ఈ ట్రెండ్‌ను మేం గుర్తించాం. ఫ్రెషర్స్, మహిళలతో సహా లక్షలాది మంది భారతీయులు ఈ విభాగాల్లో తమ కెరీర్‌ను ఎంచుకుంటున్నారు" అని వర్క్‌ఇండియా సహ వ్యవస్థాపకుడు, సీఈఓ నీలేశ్ దుంగర్వాల్ తెలిపారు.

# బంగాల్‌లో చక్రం తిప్పిన ఆర్‌ఎస్‌ఎస్

బంగాల్ ఎన్నికల్లో బీజేపీ తొలిసారిగా అద్భుత విజయాన్ని సాధించింది. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకుగానూ అనూహ్యంగా 207 చోట్ల గెలుపుబావుటా ఎగరేసింది. బంగాల్‌లో 2016 ఎన్నికల్లో 3 సీట్లు, 2021 ఎన్నికల్లో 77 సీట్లకు పరిమితమైన కమలదళం ఈసారి మాత్రం ఒంటరిగానే డబుల్ సెంచరీ కొట్టింది. ఈ సూపర్ బంపర్ రిజల్ట్ అంత ఆషామాషీగా రాలేదు. ఈ విజయంలో ఒక్క బీజేపీ శ్రమ మాత్రమే లేదు. ఆ పార్టీ మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)కు చెందిన సంఘ్ ప్రచారక్‌ల అలుపెరుగని గ్రౌండ్ వర్క్ కూడా ఉంది. ఏమాత్రం మీడియా పబ్లిసిటీని కోరుకోకుండా, అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే ఆర్‌ఎస్‌ఎస్ చేసిన క్షేత్రస్థాయి పని వల్లే బంగాల్‌లో బీజేపీకి అధికార పీఠం దక్కింది. ఇంతకీ ఆర్‌ఎస్‌ఎస్ గ్రౌండ్ వర్క్ ఎలా చేసింది ? హిందూ ఓటర్లలోని ఏయే వర్గాలను ఏవిధంగా ఆకట్టుకుంది ? 2021 బంగాల్ ఎన్నికల ఫలితాల నుంచి బీజేపీ ఏం గ్రహించింది ? 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గడానికి, ఆర్‌ఎస్‌ఎస్‌తో సమన్వయ లోపం ఒక కారణమా ? ఈ కథనంలో తెలుసుకుందాం.

**పెద్దసంఖ్యలో ఆర్‌ఎస్‌ఎస్ శాఖల ఏర్పాటు**

బంగాల్‌తో ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధం చాలా పాతది. రాష్ట్రంలో ఆర్‌ఎస్‌ఎస్ తొలి శాఖను కోల్‌కతాలో 1939లో ప్రారంభించారు. రాష్ట్రంలో 1977 నుంచి 2011 వరకు దాదాపు 34 ఏళ్ల పాటు కమ్యూనిస్ట్ ప్రభుత్వం బలంగా సాగింది. ఆ టైంలో ఆర్‌ఎస్‌ఎస్ బహిరంగంగా రాజకీయ ప్రభావం చూపలేకపోయింది. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలు, సేవా కార్యక్రమాలు, గిరిజన ప్రాంతాల్లో గిరిజన కళ్యాణ్ ఆశ్రమాల ద్వారా తన పునాదిని నిశ్శబ్దంగా విస్తరించుకుంటూ వచ్చింది. 2011లో కమ్యూనిస్ట్ పాలన అంతమై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధికారంలోకి వచ్చిన తర్వాత, బంగాల్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శాఖల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇప్పుడు ఉత్తర, మధ్య, దక్షిణ బంగాల్ ప్రాంతాల్లో దాదాపు 4,500కుపైగా ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు ఉన్నాయి. రాష్ట్రంలో ఆర్‌ఎస్‌ఎస్ శాఖ లేని జిల్లా కానీ, ప్రాంతం కానీ లేదు.

**2021 ఎన్నికల ఫలితాలతో కనువిప్పు**

2021 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర బీజేపీకి 200 సీట్ల లక్ష్యాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్దేశించారు. కానీ అప్పట్లో పార్టీ 77 సీట్లకు మించి గెలవలేకపోయింది. దీంతో కేవలం రాజకీయ ర్యాలీలు, పత్రికా సమావేశాలతో రాష్ట్ర అధికార పీఠాన్ని కైవసం చేసుకోలేమని బీజేపీ కేంద్ర నాయకత్వం గ్రహించి ఉండొచ్చు. రాష్ట్రంలో అధికారం దక్కాలంటే, తొలుత ప్రజల విశ్వాసాన్ని గెల్చుకోవాలని కమలదళం తెలుసుకుంది. బంగాల్‌లోని మైనారిటీ ఓటు బ్యాంకు మొత్తం మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ వైపే ఉంది. ఇక ఇదే సమయంలో హిందూ వర్గంలోని ప్రధాన వర్గాల మద్దతును సైతం టీఎంసీ పొందుతోంది. బీజేపీ తనదైన శైలిలో కేవలం హిందూ ఓటుబ్యాంకుపైనే ఫోకస్ పెట్టింది. ఈ ప్రయత్నంలో కమలదళానికి ఆర్‌ఎస్‌ఎస్ సహాయ సహకారాలను అందించింది.

## కేరళ కొత్త మంత్రివర్గం ఖరారు!




కేరళలో సోమవారం వీడీ సతీశన్ సారథ్యంలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్-యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరేందుకు రంగంసిద్ధమైంది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో వీడీ సతీశన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ నుంచి 12 మంది, ఐయూఎంఎల్ నుంచి ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అయితే, భాగస్వామ్యపక్షాలతో ఇవాళ జరిగిన చర్చల్లో కేబినెట్ కూర్పుపై స్పష్టత వచ్చినట్లు కానున్న ముఖ్యమంత్రి సతీశన్ తెలిపారు. పార్టీ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితలా, మురళీధరన్, సన్నీ జోసెఫ్‌లు కేబినెట్‌లో చేరనున్నట్లు చెప్పారు. యూడీఎఫ్‌లో కీలక భాగస్వామి అయిన ఐయూఎంఎల్?కు 5 పోర్టుపోలియోలు దక్కాయి. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు సాదిక్ అలీ, వీడీ సతీశన్ కేబినెట్‌లో చేరనున్న ఐదుగురి పేర్లను ప్రకటించారు. సీనియర్ శాసనసభ్యుడు తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా, షానిమోల్ ఉస్మాన్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించాలని కూడా యూడీఎఫ్ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ సహా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు హాజరుకానున్నారు. వీరితో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ హాజరయ్యే అవకాశం ఉంది.

## రష్యాపై భారీ డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి..



మాస్కో: భారీ సంఖ్యలోని డ్రోన్లతో రష్యాపై ఉక్రెయిన్ దాడి చేసింది. భారతీయ కార్మికుడితో సహా నలుగురు మరణించారు. మరో ముగ్గురు భారతీయ కార్మికులు, మరి కొందరు గాయపడ్డారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది. దాడి జరిగిన ప్రదేశాన్ని అధికారులు సందర్శించారని, గాయపడిన కార్మికులను ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపింది. 'ప్రాణనష్టం పట్ల రాయబార కార్యాలయం సంతాపం వ్యక్తం చేస్తోంది. భారతీయ కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి కంపెనీ యాజమాన్యం, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తోంది' అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది.

కాగా, ఆదివారం తెల్లవారుజామున రష్యాపై భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు ఉక్రెయిన్ పాల్పడింది. రష్యా రాజధాని మాస్కోలోని కొన్ని ప్రాంతాలు, సమీప ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయి. 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 1,000కు పైగా ఉక్రేనియన్ డ్రోన్‌లను అడ్డుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

మరోవైపు రాజధాని వైపు దూసుకొచ్చిన సుమారు 81 డ్రోన్‌లను వాయు రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని మాస్కో మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. ఈ దాడుల వల్ల పలు ప్రాంతాల్లోని నివాస భవనాలు, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు. నలుగురు మరణించారని, వీరిలో ముగ్గురు మాస్కో ప్రాంతానికి చెందినవారని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ సరిహద్దు సమీపంలోని బెల్గోరోడ్ ప్రాంతంలో మరో మరణం నమోదైనట్లు వెల్లడించారు.

## మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి



నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. ఎక్స్ వేదికగా ఆదివారం ఈ అంశంపై రాహుల్ మరోసారి స్పందించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మోదీ మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించారు. గతంలో కూడా పేపర్ లీకైన తర్వాత కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రాహుల్ ప్రశ్నించారు. "నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ జరిగింది. ఒక కమిటీ ఏర్పడింది. నీట్ 2026 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి ఇప్పటికీ రాజీనామా చేయలేదు. ఎప్పట్లాగే సీబీఐ విచారణ జరుపుతోంది. ఇంకో కమిటీ ఏర్పాటైంది. మోదీజీ.. దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి జవాబివ్వండి. వరుసగా పేపర్ లీకేజీలు ఎందుకు జరుగుతున్నాయి..? పరీక్షపై చర్చలో మీరు ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారు..? వరుసగా పేపర్ లీకవుతున్నా సంబంధిత విద్యాశాఖ మంత్రిని ఇంకా ఎందుకు తొలగించడం లేదు" అంటూ రాహుల్ ట్వీట్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలంటూ హ్యాష్?ట్యాగ్ పెట్టారు.

రెండు రోజుల క్రితం కూడా నీట్ పేపర్ లీకేజీపై రాహుల్ స్పందిస్తూ.. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని, లేదా దీనికి మోదీయే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాదికి సంబంధించి జరిగిన నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరుగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితుల్ని సీబీఐ అరెస్టు చేసింది.

# సామాన్య ప్రజలపై ఇంధన భారాలు తగ్గించాలి

**వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి డిమాండ్**

**హోళగుంద, మే 17, ప్రజా జ్యోతి న్యూస్ -** దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంధన ధరలు అత్యధికంగా ఉన్నాయని, దీనివల్ల సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర 113.50, డీజిల్ ధర 101 కి చేరిందని, ఈ ధరల వల్ల వాహనదారులపై రోజువారీగా, వార్షికంగా పడుతున్న భారాల గణాంకాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు.రాష్ట్రంలో వాహనదారులపై రోజుకు పెట్రోల్ రూపంలో ?98.7 కోట్లు, డీజిల్ రూపంలో 180 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు.ఏడాదికి పెట్రోల్ పై 1,201 కోట్లు, డీజిల్ పై 2,190 కోట్లు.. మొత్తంగా ప్రజలపై రూ. 3,391 కోట్ల మేర భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో విధిస్తున్న వ్యాట్ శాతాలు పొరుగు రాష్ట్రాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని ఎస్కే గిరి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెట్రోల్‌పై ఏకంగా 31 శాతం, డీజిల్‌పై 22.25 శాతం వ్యాట్ విధిస్తున్నారని మండిపడ్డారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో తెలంగాణ, కేరళ కంటే 3 ఎక్కువగా,కర్ణాటక కంటే 7 రూపాయలు,తమిళనాడు కంటే 10 రూపాయలు ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు 'బాదుడే బాదుడు' అంటూ విమర్శలు చేశారని, నారా లోకేష్ పెట్రోల్ బంకుల ముందు ఫోటోలు దిగి తాము అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారని గిరి గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీలను విస్మరించి ప్రజలపై మోయలేని భారం వేస్తున్నారని ధ్వజమెత్తారు.అడ్డగోలుగా పెంచిన ఇంధన ధరల వల్ల సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ



సమావేశంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు పూటల భోజనం 53 రూపాయలకేనా

**సంక్షేమ హాస్టల్లో విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఇక చాలు**



**నంద్యాల:మే=17 ప్రజాజ్యోతి** ఉదయం1 పూటకు 53 రూపాయల భోజనం మూడు పూటల భోజనం సాధ్యమా ప్రభుత్వమే సమాధానం చెప్పాలి బిపొష్టికాహార లోపంతో విద్యార్థులు ఆరోగ్య సమస్యలు ఇది మానవ హక్కుల ఉల్లంఘన కాదా 3బిహాస్టల్లో సరైన భోజనం లేదు హాస్టల్లో సరైన మెనూ లేదు. 4బిప్రభుత్వం నిధులు కేటాయించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం వెంటనే విద్యార్థులు మిస్ ఛార్జీలు పెంచాలి విద్యార్థుల ఆరోగ్య భవిష్యత్తు కాపాడాలి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మీ బొంత మహేష్.

# 45 రోజులైనా అందని వంట గ్యాస్ సిలిండర్





**హోళగుందలో వినియోగదారుల తీవ్ర ఆగ్రహం**

**హోళగుంద, మే 17, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల కేంద్రంలో ఇండేన్ వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, బుక్ చేసి 45 రోజులు గడుస్తున్నా గ్యాస్ సిలిండర్లు అందడం లేదని వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఖాళీ వంటగ్యా సిలిండర్లను క్యూలో ఎండలో నిలబడి వేచి చూసిన సిలిండర్లను పంపిణీ చేసే వాహనం రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.నిత్యావసరమైన వంట గ్యాస్ సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వినియోగదారులు మాట్లాడుతూ సమస్యపై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఫోన్ చేస్తే వారు ఏమాత్రం స్పందించడం లేదని,ఒకవేళ మాట్లాడినా అత్యంత నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా సమాధానాలు ఇస్తున్నారని వినియోగదారులు మండిపడ్డారు. ప్రభుత్వం సకాలంలో సిలిండర్లు సరఫరా చేయాలని చెబుతున్నా, ఏజెన్సీల నిర్లక్ష్యం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై విసిగిపోయిన వినియోగదారులు సిలిండర్ల కోసం నెలన్నర రోజులుగా ఎదురుచూస్తున్నామని సోమవారం నాడు జిల్లా కలెక్టర్‌ను కలిసి గ్రీవెన్స్ డే (స్పందన) లో ఈ గ్యాస్ ఏజెన్సీపై అధికారికంగా ఫిర్యాదు చేస్తాం" అని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, హోళగుంద మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరతను తీర్చి, సకాలంలో పంపిణీ జరిగేలా చూడాలని, సదరు ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల ఇబ్బందులు.



**నంద్యాల:మే=17 ప్రజాజ్యోతి** నంద్యాల, ఆత్మకూరు వెలుగోడు బస్టాండ్ లో ప్రయాణికుల ఇబ్బందులు బస్సు సర్వీసులను తక్కువగా ఇచ్చినందువల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు వేసవికాలం సెలవులు కావడంతో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులు బస్సు సర్వీసులు తక్కువగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు సర్వీసులను పెంచి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ ఎం ను కోరుతున్న ప్రజలులి.

## రైతుల రిజర్వాయర్‌కు 10 ఏళ్లు పార్టీ ఆఫీస్‌కు 8 నెలలా




**నంద్యాల:మే=17 ప్రజాజ్యోతి** రైతుల చెమటతో పండే భూములకు నీరు ఇవ్వాల్సిన ప్రభుత్వం---రిజర్వాయర్‌ను నిర్లక్ష్యం చేస్తోంది.కానీ పార్టీ ఆఫీస్ నిర్మాణానికి మాత్రం వేగం చూపుతోంది!ఇదేనా రైతు ప్రభుత్వం.ఇదేనా రైతుల పట్ల ప్రేమ.అలగనూరు రిజర్వాయర్ కోసం రైతుల నిరీక్షణ... 15 ఏళ్లుగా కొనసాగుతోంది.వేలాది ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్ట్‌కు---నిధులు లేవటపనులు లేవటహామీలు మాత్రమే.కానీ...పార్టీ కార్యాలయానికి రైతుల భూములు తీసుకుని. 8 నెలల్లో పూర్తి చేస్తాం” అంటున్నారు! రైతుల బతుకుల కంటే పార్టీ భవనాలే ముఖ్యమా సిపిఐ హెచ్చరిక: అలగనూరు రిజర్వాయర్ పనులు వెంటనే ప్రారంభించాలి! లేకపోతే---ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి తప్పదు! అలగనూరు పూర్తి అయ్యే వరకు పోరాటం ఆగదు! రైతు బతుకుల కోసం... నీటి హక్కు కోసం... ఈ ఉద్యమం కొనసాగుతుంది.

# కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తున్న టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు**

**హోళగుంద/ఆలూరు, మే 17, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు నియోజకవర్గ ఇన్-ఛార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు.చిప్పగిరి మండలం, నగరడోన గ్రామానికి చెందిన నక్కా ప్రవీణ్ అనే చిన్న బాబు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈ బాబు కుటుంబ పరిస్థితిని గమనించిన వైకుంఠం జ్యోతి , వెంటనే స్పందించి ఎల్.ఓ.సి కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు.బాధిత కుటుంబ విన్నపానికి కేవలం 15 నుండి 20 రోజుల్లోనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాబు నక్కా ప్రవీణ్ కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,50,000/- రూపాయల ఎల్.ఓ.సి మంజూరు చేశారు. మంజూరైన అధికారిక పత్రాన్ని వైకుంఠం జ్యోతి బాబు తల్లిదండ్రులకు అందజేసి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఈ క్రమంలో ఆలూరు నియోజకవర్గంలో గత 4-5 నెలల స్వల్ప వ్యవధిలోనే దాదాపు కోటి 60 లక్షల రూపాయల (రూ. 1.60



కోట్లు) సీఎం రిలీఫ్ ఫండ్ మరియు ఎల్.ఓ.సి నిధులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.కష్టకాలంలో అంత పెద్ద మొత్తాన్ని సకాలంలో మంజూరు చేయించి, తమ బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఆలూరు నియోజకవర్గ ఇన్-ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి లకు నక్కా ప్రవీణ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నంద్యాల జిల్లాలో పెట్రోల్ పేరుతో ఆటో వాళ్ళ బెదిరింపులు చాలా అయిపోయాయి.



**నంద్యాల:మే=17 ప్రజాజ్యోతి** ఎక్కడ దిగిన ఎక్కడ ఎక్కిన 30 లేక 50 రూపాయలకు మించిపోతుంది ఇది ఏమి అని అడిగితే పెట్రోల్ పెట్రోలు దొరకడం లేదు అని వాపోతున్నారు పేద ప్రజలకు గుండా డబ్బు దోచుకుంటున్న ఆటో డ్రైవర్ల పై పోలీసు వ్యవస్థ కలెక్టర్ గారి ఆదేశాలను త్వరగా జారీ చేసినచో ప్రజలు ఆగ్రహానికి గురికాకుండా ఉండగలరు అంతేకాకుండా గ్యాస్ పేరుతో అనేకమైన హోటల్లో గ్యాస్ దొరకడం లేదు అని రేట్లు పెంచి కూర్చున్నారు పేదవారు తినాలంటేనే భయపడుతున్నారు గతంలో 30 రూపాయలు ఏదైనా ప్లేటు తినే ప్రతి వస్తువు పై పది రూపాయలు పెంచారు ఈ విషయమై కలెక్టర్ త్వరగా అప్డేట్ ఇచ్చి ఈ రేట్లు తగ్గించి ఆటో వారికి ప్రెస్ హోటల్ వారికి ఒక జీవో జారీ చేయగలరు అని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలి

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**చింతూరు మే 17 ప్రజాజ్యోతి** పోలవరం జిల్లాలోని పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు అర్థమయ్యే రీతిలో, ఒకటికి రెండుసార్లు, బోధించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం రాత్రి చింతూరు మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల నర్సింహా పురం లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలకు ఏ విధముగా ఆయా సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధించుచున్నది పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని ఈ సంవత్సరం పదవ తరగతి లో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలలో ఒక్కొక్క ప్రశ్నకు ఏవిధంగా జవాబులు వ్రాయాలో, పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. ఈ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎంతమంది పదవ తరగతి ఫెయిల్ అయిన బాలికలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక క్లాసులకు వచ్చిన బాలికలకు ప్రతిరోజు ఏ విధంగా ఆహార పదార్థాలు



అందించుచున్నది ఆయన ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్ కలిసి విద్యార్థులతో భోజనం చేయడం జరిగింది. ఈ సప్లమెంటరీ పరీక్ష కేంద్రంలో ఏ విధంగా ఉపాధ్యాయులు సబ్జెక్టులు వారిగా చదువు చెబుతున్నది లేనిది అదేవిధంగా అర్థమవుచున్నది లేనిది విద్యార్థులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే శిరీషదేవి చొరవతో నందిగామ ఎస్సీ కాలనీలో తీరిన విద్యుత్ కష్టాలు

**యుద్ధప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్, కొత్త స్తంభాల ఏర్పాటు**
**పనులు పరిశీలించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**ఎటపాక, మే 17 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం నందిగామ ఎస్సీ కాలనీలో ఏళ్లుగా కొనసాగుతున్న లో-వోల్టేజి సమస్యకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల గన్నవరంలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పెనుబల్లి సాయిబాబు, మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్యలు నందిగామ ఎస్సీ కాలనీలో తీవ్ర లో-వోల్టేజి సమస్యతో పాటు ప్రమాదకరంగా ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాల పరిస్థితిని వివరించారు.

**సమావేశం నుంచే స్పందించిన ఎమ్మెల్యే**

సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే శిరీష దేవి వెంటనే విద్యుత్ శాఖ డీఈకి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఆదేశాలతో విద్యుత్ శాఖ ఏఈ, లైన్‌మెన్‌లు అరగంటలోనే కాలనీకి చేరుకుని సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**యుద్ధప్రాతిపదికన పనులు**

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొత్త డీపీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ప్రమాదకరంగా ఉన్న స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు శరవేగంగా చేపట్టారు. ఆదివారం జరుగుతున్న పనులను వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, పెనుబల్లి సాయిబాబు, మాజీ సర్పంచ్ ధర్మానాయక్, టిడిపి కార్యకర్తలు సుధాకర్, చంటి గ్రామస్తులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు.



**కాలనీ ప్రజల కృతజ్ఞతలు**

ఏళ్ల తరబడి వేధించిన లో-వోల్టేజి సమస్యను ఒక్క ఫోన్ కాల్‌తో పరిష్కరించడంపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి, స్థానిక నాయకులకు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టిడిపి శ్రేణులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంతర్జాతీయ డిఫెండర్స్ అవార్డ్ ను అందుకున్న ఐ.హెచ్.ఆర్.ఎఫ్ ఆం.ప్ర రాష్ట్ర డైరెక్టర్ టీ.అంజినయ్య





**మే 17 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** గోవా రాష్ట్రములో మాండవి నది మార్గం గుండా క్రూజ్ లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ-డిఫెండర్స్ అవార్డ్స్ ప్రోగ్రామ్ లో ఐ.హెచ్.ఆర్.ఎఫ్ నేషనల్ చైర్మన్ & ఫౌండర్, హైకోర్టు అడ్వకేట్ శ్రీ కొంగర అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, అయన మాట్లాడుతూ ఈ మన ఐ.హెచ్.అర్.ఎఫ్ సంస్థ ను ఈ 2014లో ముగ్గురితో స్టార్ట్ చేసి నేటికీ దాదాపు 18 వేల మంది సభ్యులుగా ఉండడం హర్షించదగ్గ విషయం. ఈ మన సంస్థ చాలా వరకు సమాజం గౌరవించదగ్గ, అర్శించదగ్గ విషయము. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన, అక్రమాల పైన, మానవ హక్కులకు, బాల్య వివాహాలు అరికట్టే దిశగా, గృహ హింస కు పాల్పడుతున్నా మహిళ లకు రక్షణ గా నిలుస్తూ, ఇలా ప్రతి రంగంలో మానవ హక్కుల కు భంగం వాటిల్లితే అక్కడ నష్టం జరిగిన వ్యక్తి యొక్క గొంతుకగా, చేదోడు వాడొడుగా, అండగా, న్యాయ స్థానాల దృష్టికీ, మానవ హక్కుల సంస్థ, లోకాయుక్త సంస్థ ల దగ్గరికి తీసుకెళ్లి వారికీ న్యాయం చేసే దిశగా వారికీ అండగా నిలబడాలని సంస్థలోని సభ్యులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్.సంస్థ గతం నుంచి వర్క్ చేస్తున్న సభ్యులకు, మరియు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న టీ.అంజినయ్య కూడా ప్రత్యేకముగా వారి సేవలను, సమాజంలో తమవంతు గా ప్రజలకు అందుబాటులో ఉంటూ సోషల్ మీడియా, అవేర్నెస్ పట్ల తమ విధులను చక్కగా నిర్వర్థిస్తున్నందుకు, వివరిస్తూ మానవ హక్కులకు భంగం బాధ్యత వాటిని వెంటనే లీగల్ అడ్వైజర్ల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనలు సలహాలు మేరకు బాధితుల పక్షాన నిలబడి ముందుకెళ్తా ఉన్నారు. అందుకు గాను గాను మరియు చాలా విషయాలపైన అవగాహన, తాను ఆం.ప్ర రాష్ట్రములో డైరెక్టర్ గా ఉన్న టి.అంజినయ్య కూ ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంస్థ అతనీ విశిష్ఠ సేవలను గుర్తించి అంతర్జాతీయ డెఫండ్-అవార్డు, షీల్డ్, సర్టిఫికెట్ నూ ఇచ్చి శాలువాతో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు అఫ్ ఇండియా స్టాండింగ్ కౌన్సిల్ ఏం.హెచ్.ఎ చేసి చాలా విలువైన కేంద్ర కేబినెట్ లో ఉన్న పలువురు కేబినెట్ మినిస్టర్స్ కూడా ప్రత్యేక సలహాదారులుగా అడ్వకేట్ డా ఎస్.రాఘసందేశ్ సేవలు అందిస్తున్నారు. వారి చేతుల మీదుగా ఐ హెచ్ ఆర్ ఎఫ్ నేషనల్ చైర్మన్ అండ్ వ్యవస్థాపకులు శ్రీ కె.అనిల్ కుమార్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ లో దేశ వ్యాప్తంగా వివిధ చాలా క్లిష్టమైన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత, కేంద్ర క్యాబినెట్ మినిస్టర్ రాజనాథ్ సింగ్ లాంటి మేధావుల సమస్యల పలు కేసులపై సుదీర్ఘముగా న్యాయ సేవల్లో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించిన ఘనత చరిత్ర పటిమ ఉన్న వ్యక్తిగా ఎస్.రాఘసందేశ్ విశిష్ఠ సేవలను అందించిన ఆయన మాట్లాడుతూ మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంస్థ లో ఉన్న సభ్యులకు క్రిటికల్, క్రిమినల్ కేసులను నాకు వివరిస్తే నా వంతు సహకారం మన సంస్థ లో ఉన్న వారికీ ఎల్లప్పుడు సహాయ, సహకారాలు నా వంతు నేషనల్ లీగల్ అడ్వైజర్ గా తప్పకుండా అందిస్తానని ఆయన అంతర్జాతీయ -డిఫెండర్స్ అవార్డ్స్ వేదికగా దేశవ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల వ్యాప్తంగా, జిల్లాల వ్యాప్తంగా వచ్చిన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సభ్యులకు భరోసా తెలియజేయడం జరిగింది. తదనంతరం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు డిజిటల్ వెబ్సైటు క్రియేట్ చేసిన మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంస్థ ను డిజిటలైజేషన్ గా చేయాలనీ ఇప్పటి నుండి మనము చేసిన, చేయబోయే ప్రతి ప్రోగ్రామ్ లను వెబ్సైటు లో ఉంచటం జరుగుతుంది. కావున ఈ వెబ్సైటు ను ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిధి సుప్రీంకోర్టు అడ్వకేట్ & ఐ.హెచ్.ఆర్.ఎఫ్ నేషనల్ లీగల్ అడ్వైజర్ శ్రీ డా ఎస్.రాఘసందేశ్ చేతుల మీదుగా వెబ్ సైట్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సుప్రీంకోర్టు న్యాయ వాదూరాలు బెన్ని మేడం, హైదరాబాద్ ఎన్.అశ్వని, సురేష్, మోహన్, వరంగల్ ఉదయ్, అడ్వకేట్స్ అభిలాష్, భాస్కర్, హరి, ఐ.హెచ్.ఆర్.ఎఫ్ బృందం మీడియా మిత్రులు, పత్రికా విలేకరులు, ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్ద.. ఇది ఒక వివక్ష కొప్పాల రఘు

**దళిత క్రైస్తవ హక్కుల రౌండ్ టేబుల్ సమావేశం**

**నంద్యాల:మే=17 ప్రజాజ్యోతి** నెల్లూరు జిల్లా: షెడ్యూల్డు కులాల ప్రజలు క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్ద.. ఇది ఒక వివక్షకు దారి తీస్తుందని దళిత క్రైస్తవ హక్కుల రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ భారతదేశ సమైక్యతకు పునాదిరాళ్లలో మొదటిది లౌకిక రాజ్యము, రెండవది నిజమైన ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే పటిష్టమైన న్యాయవ్యవస్థ సమర్థవంతమైన శాసన నిర్మాణ వ్యవస్థ నిజాయితీతో కూడిన పరిపాలన వ్యవస్థ చాలా అవసరం అని రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు జాతుల కొరకు ఏర్పాటు కాబడిన ఆర్టికల్స్ 14 ఆర్టికల్ 15(4),16(4)17 మరియు ఆర్టికల్ 25 మత స్వేచ్ఛ కలిపి చూస్తే మతం మారుతున్నందుకు హక్కులు కోల్పోవడం రాజ్యాంగ స్పూర్తిగా విరుద్ధమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 అనేది ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల యొక్క ఆత్మగౌరవంతో కూడినది. ఈ చట్టాలను కాలరాసే ప్రయత్నాలను తిప్పి కొట్టే విధంగా దళిత క్రైస్తవ ప్రజలు ఏకమవాల్సిన సందర్భం ఎంతైనా ఉందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దృష్టి రాజ్యాంగ స్పూర్తి కులాన్ని సామాజిక వైకల్యంగా చూశారని, అది మతం మారిన పోదని లోదియన్ కమిటీ ముందు స్పష్టం చేసినట్లు వివరించారు. మతం మారిన దళితులకు ఎస్సీ స్టేటస్ హోదా ఇవ్వాలని రాష్ట్రపతి 1950ను రాజ్యాంగ సవరణ ద్వారా రద్దు చేయాలని, ఈ క్రమంలో పోరాడుతున్న దళిత క్రైస్తవులు ఏకమై మన హక్కుల కోసం మనమే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కమిటీ తీర్మానం మేరకు శాంతియుత నగరంలో ర్యాలీ చేపట్టేందుకు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ ర్యాలీకి హాజరుకావాలని కొప్పాల రఘు పిలుపునిచ్చారు.



## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలపై నిరసన ర్యాలీ




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో** గౌరవనీయులు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మన నియోజకవర్గం ఇన్చార్జ్ . వై విశ్వేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో---18-052026 సోమవారం ఉదయం 9-00 గంటలకు ఉరవకొండ వైఎస్ఆర్సిపి ఆఫీసు నుండి బయలుదేరి ఆర్‌డబి గెస్ట్ హౌస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం. పాత బస్టాండు. టవర్ క్లాక్ మీదుగా తహాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలపై తహాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం. కావున ఈ నిరసన కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పత్రిక విలేకరుల కు తెలిపారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన కాటసాని బ్రదర్స్



బనగానపల్లె :మే=17 ప్రజాజ్యోతి బనగానపల్లె పట్టణంలోని పలు వివాహ ,శుభ కార్యక్రమాలకు హాజరు అయిన కాటసాని బ్రదర్స్ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి నూతన వదూవరులను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అబ్దుల్ ఫైజ్ ,బండి బ్రహ్మానంద రెడ్డి,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, మాజీ వార్డు మెంబర్ సూరి, వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గుడ్ న్యూస్!




**నంద్యాల:మే=17 ప్రజాజ్యోతి** ఇకపై గ్రామాల్లోనే '104 ఆరోగ్య రథం' ద్వారా ఇంటి దగ్గరే వైద్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. 41 రకాల పరీక్షలు 80 రకాల ఉచిత మందులు సాయంత్రానికే మొబైల్‌లో ఫలితాలు డిజిటల్ హెల్త్ రికార్డులు ప్రతి ఏడాది 56.40 లక్షల మందికి సేవలు అందించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా మరో కీలక అడుగు.

## పోలవరం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడు బుల్లి కొండలు దొరకు ఘన సన్మానం

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎటపాక బీజేపీ మండల**
**నాయకులు కష్టపడి పనిచేసే వారికే పార్టీలో సముచిత స్థానం**



**ఎటపాక, మే 17 (ప్రజాజ్యోతి):** నూతన జిల్లా ఏర్పడిన తర్వాత పోలవరం జిల్లా తొలి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఈక. బుల్లి కొండలు దొరను ఎటపాక మండల బీజేపీ నాయకులు ఆదివారం రంపచోడవరం లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఎటపాక బీజేపీ మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు నూతన అధ్యక్షుడిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సంఘంలో మరియు పార్టీలో నిబద్ధతతో సేవలందించిన నాయకుడిని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. బుల్లికొండలు దొర నాయకత్వంలో జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయికి పార్టీని తీసుకెళ్లేందుకు తామంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కష్టపడి, క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఈ నియామకం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా నాయకులు మూడే సతీష్ కుమార్ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి రవి కుమార్ (గాంధీ), ఓబీసీ మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు గంధం జయమ్మ తదితర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుద్ధుల వారి రజస్వల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** పాతపట్నం మండలం బొమ్మిక గ్రామానికి చెందిన బుద్ధుల రవికుమార్, యశ్విత దంపతుల కుమార్తె " జోషిక " రజస్వల మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆయనతో పాటు మండల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుంతకల్ నియోజకవర్గ వైయస్సార్‌ద కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు నమస్కారం

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం ఆందోళనకర విషయం. ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించి, దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోలు, డీజిల్ విక్రయించడం జరుగుతోంది. ఇప్పుడు తగ్గించడం బదులు మరింతగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై భారీ భారం మోపడంతో పాటు, రైతాంగం మరియు రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పెట్రోలు, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పార్టీ సమన్వయకర్త వై వెంకటరామ రెడ్డి ఆధ్వర్యంలో రేపు అనగా 18.05.2026 (సోమవారం) ఉదయం 10:00 గంటలకు గుంతకల్ పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసన అనంతరం ఆర్డీఓ కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది. లిబి కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, రాష్ట్ర ,జిల్లా నియోజకవర్గ, మండలాల, గ్రామాల ,వార్డుల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నము. ఉదయం 9 గంటలకు వైవిఆర్ క్యాంప్ కార్యాలయం కి చేరుకోవలెను.

**నైరుతి రెడ్డి**
**జిల్లా ఉపాధ్యక్షురాలు**
**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**



## పెట్రోల్ డీజల్ ధరల పెంపుదల పై నిరసనలు వైసీపీ



**ఆళ్లగడ్డ:మే=17** ప్రజాజ్యోతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు తెలియజేయడం ఏమనగా..పెట్రోల్ డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బిజేంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో చీసోమవారం-ఉదయం -10 గంటలకు ఆళ్లగడ్డ పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నది. కావున ప్రతి ఒక్కరూ . సోమవారం. ఉదయం 09 గంటలకు స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్దకు రావలసినదిగా కోరుతున్నాము.

## హిస్టరీ షీటర్లకు కౌన్సెలింగ్

**ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి**




**మే17 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని దొమ్మరనంద్యాల, వేపరాల గ్రామాలకు చెందిన హిస్టరీ షీటెడ్ వ్యక్తులకు మైలవరం ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వారికి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యల్లో పాల్గొనవద్దని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాల్లో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత మంచి మార్గంలో నడుచుకొని కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ద

## తెలుగుదేశం పార్టీ నాయకులు మెసెపము బాబూరావు వివాహ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న అంకెం సురేష్ దంపతులు...!!



**జి.కొండూరు :(మే 17,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గ కల్చరల్ సెల్ అధ్యక్షులు మెసెపము బాబూరావు (మైక్ బాబురావు) వివాహ రజతోత్సవం (25వ వివాహ వార్షికోత్సవం) వేడుకలు మైలవరం లో వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించగ ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు నాయుడినిం మర్యాదపూర్వకంగా కలిసిన పిన్నింటి

- జిల్లాలో పంచాయతీలలో పలు సమస్యలపై వినతి
- సాంకేతిక కారణాలు చెప్పి పంచాయతీల కుబిల్లులు చెల్లించడం లేదు
- శానిటేషన్ , పంచాయతీ సిబ్బందికి అందని జీతాలు
- 2022 నుండి రావాల్సిన సాంపుద్యూటీ చెల్లించాలి
- పంచాయతీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు




**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు పిన్నింటిని అప్యాయంగా పలకరించారు. అనం తరం భానోజీ జిల్లాలో గల అన్ని పంచాయతీలలో నెలకొన్న పలు సమస్యలపై ఆయన చంద్రబాబు నాయుడికి వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ 2 వ తేదీ నాటికి సర్పంచుల పదవీ కాలం ముగిసిన నాటి నుండి స్పెషల్ ఆఫీసర్ పాలన గ్రామ పంచాయతీలలో కొనసాగుతుందని కానీ రాష్ట్రంలో గల అన్ని పంచాయతీల్లో నిధులు ఉన్న శానిటేషన్ ,వీధి దీపాల నిర్వహణ మంచినీటి సరఫరాలపై చేసిన ఖర్చులను సాంకేతిక కారణాలు చెప్పి చెల్లించడం లేదని ఈ సందర్భంగా భానోజీ తెలియజేశారు. వీటితోపాటు శానిటేషన్ సిబ్బంది , ఇతర సిబ్బందికి జీతాలు అందకపోవడంతో పంచాయతీ పాలన కష్టతరంగా మారిందన్నారు. అలాగే 2022 నుండి పంచాయతీ లకు రావలసిన సాంపుద్యూటీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఆయా సమస్యలపై త్వరగతిన స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని భానోజీ విన్నవించారు.

## తెలుగుదేశం కార్యకర్తలకు కొండంత అండ

**పార్టీ తరపున సుధాకర్**
**కుటుంబానికి 5లక్షలు పరిహారం**





**వేలేరుపాడు :17 :మే వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు పోలవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమేళ్ళ సుధాకర్ ఇటీవల గుండె పోటుతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ కొండంత అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు భరోసా ఇచ్చారు. శుక్రవారం నిర్వహించిన నిర్వాసితుల తో ముఖాముఖి కార్యక్రమంలో సుధాకర్ కుటుంబ సభ్యుల్ని పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్,సుధాకర్ కుటుంబ సభ్యుల్ని చంద్రబాబు వద్దకు తీసుకువెళ్లి సుధాకర్ పార్టీకి అందించిన సేవలను వివరించారు. దాంతో ఆ కుటుంబ సభ్యుల తో మాట్లాడి జరిగిన విషయానికి చింతిస్తున్నాం అంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం కురిమెళ్ళ సుధాకర్ కుటుంబానికి 5 లక్షల పరిహారం, ఆయన కుమార్తె అఖిల కు ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# లింగాలపల్లి వాటర్ ట్యాంక్ లీకేజ్ ప్యానెల్ బోర్డు సమస్య పరిష్కారం

**అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించిన**
**టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు**

**ఎటపాక, మే 17 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లింగాలపల్లి గ్రామంలో కొంతకాలంగా నెలకొన్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గ్రామంలోని వాటర్ ట్యాంక్ లీకేజ్ సమస్యతో పాటు, మోటార్ ప్యానెల్ బోర్డులో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను గుర్తించిన తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు తక్షణమే స్పందించారు. ఆయన సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, వారితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేశారు. కేవలం అధికారులకు విన్నవించడమే కాకుండా, తానే స్వయంగా దగ్గరుండి పనులను పర్యవేక్షించి,యుద్ధప్రాతిపదికన వాటర్ ట్యాంక్ లీకేజ్ మరియు ప్యానెల్ బోర్డు మరమ్మతు పనులను ఆదివారం పూర్తి చేయించారు. ఈ క్షేత్రస్థాయి మరమ్మతు కార్యక్రమంలో లింగాలపల్లి గ్రామానికి చెందిన కందుల అనిల్, ఎలక్ట్రీషియన్ నరేంద్ర చొరవ చూపి తమ వంతు సహకారాన్ని అందించారు. సమస్యను సకాలంలో స్పందించి పరిష్కరించేందుకు అండగా నిలిచిన లక్ష్మీపురం పంచాయతీ



స్పెషల్ ఆఫీసర్ ఎం. విజయ దత్ మరియు పంచాయతీ సెక్రటరీకి, అలాగే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న టిడిపి నేత కణితి మధుకు లింగాలపల్లి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. ఇన్నాళ్లకు తమ నీటి కష్టాలు తీరడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## రంపచోడవరంలో జరిగే రేలా ఉత్సవాలను విజయవంతం చేద్దాం

**బోదునూరులో ఆదివాసి గిరిజన సంఘం పిలుపు**




**కూనవరం, మే 17 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం బోదునూర్ గ్రామంలో ఆదివారం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సమావేశమై రంపచోడవరంలో నిర్వహించనున్న ఆదివాసి గిరిజన సంఘం రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 5వ షెడ్యూల్‌లో ఉన్న ఆదివాసుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి గిరిజనుడిపై ఉందని గుర్తు చేశారు. 1/70 చట్టం, పీసా చట్టాలు ఆదివాసుల జీవనాధారానికి గుండెకాయలాంటివని పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో ఈ చట్టాలు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ చట్టాలు పకడ్బందీగా అమలైతే గిరిజనుల భూములు, జీవన విధానం సురక్షితంగా ఉంటాయని తెలిపారు. అయితే కొన్నిచోట్ల పీసా చట్టం అమలు చేయకుండా ఫోర్జరీ సంతకాలు పెట్టించి గిరిజనులను బలవంతంగా ఖాళీ చేయించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. చట్టాలను రక్షించాల్సిన నాయకులే వాటిని నీరుగార్చడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆదివాసి యువత మేల్కొని తమ హక్కులు, చట్టాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కారం శేషు మాట్లాడుతూ, రేలా ఉత్సవాలను జయప్రదం చేయడానికి అందరం సిద్ధంగా ఉన్నామని, హక్కులు మరియు చట్టాలను కాపాడకపోతే భవిష్యత్ తరాలకు అందించలేమని అన్నారు.సంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షుడు తెల్లం తమ్మయ్య, మడెం బాబూరావు, ఎం. నాగేశ్వరరావు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గులాబీ మిషన్ 2028

పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి సభ్యత్వాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి సభ్యుల సమాచారాన్ని డిజిటలైజ్ చేస్తారు.దీనివల్ల క్షేత్రస్థాయి కార్యకర్తకు, పార్టీ అధిష్టానానికి మధ్య మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సంబంధం ఏర్పడుతుంది. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక సమన్వయకర్తలను నియమించి, పార్టీ కార్యకలాపాల్లో పారదర్శకతను పెంచనున్నారు.రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు. రైతు రుణమాఫీలో జాప్యం, ధరణి పోర్టల్ సమస్యలు, నిరుద్యోగ భృతి వంటి హామీల వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. గతంలో నిర్వహించిన భారీ బహిరంగ సభల కంటే, ఈసారి ప్రజలతో నేరుగా మమేకమయ్యేలా 'జన చైతన్య యాత్రల'కు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామాల వారీగా తిరుగుతూ, ప్రజల సమస్యలపై పోరాడటం ద్వారానే పూర్వ వైభవం సాధ్యమవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.పదేళ్ల అధికార కాలంలో నాయకులకు, సాధారణ కార్యకర్తలకు మధ్య ఏర్పడిన దూరాన్ని గుర్తించిన కేసీఆర్, పార్టీ నిర్మాణంలో భారీ మార్పులు సూచించారు. కేవలం నాయకుల చుట్టూ తిరిగే పార్టీగా కాకుండా, క్షేత్రస్థాయి కార్యకర్తలే నిర్ణయాత్మక శక్తిగా ఉండేలా క్యాడర్ డ్రివెన్ వ్యవస్థగా బీఆర్ఎస్ రూపాంతరం చెందబోతోంది. ప్రతి కార్యకర్తకు రాజకీయ భద్రత కల్పించడంతో పాటు, కష్టకాలంలో పార్టీ కుటుంబంలా అండగా ఉంటుందనే భరోసా ఇచ్చేలా సంస్థాగత రక్షణ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు.బీఆర్ఎస్ పునర్నిర్మాణం కేవలం కమిటీల మార్పుకే పరిమితం కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని, అభివృద్ధిని మళ్లీ చర్చలోకి తెచ్చే ప్రయత్నమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 'రీక్లెయిమింగ్ తెలంగాణ' అనే నినాదంతో, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా బీఆర్ఎస్‌ను మళ్ళీ నిలబెట్టాలని కేసీఆర్ సంకల్పించారు. మొత్తంగా, ఎర్రవెల్లి భేటీ బీఆర్ఎస్ పార్టీలో నిస్తేజాన్ని వదిలించుకుని ఒక శక్తివంతమైన ప్రతిపక్షంగా అసెంబ్లీలోనూ, వీధుల్లోనూ పోరాడేందుకు అవసరమైన పక్కా యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది.

# అవినీతి ఇరిగేషన్ అధికారులను జైల్లో పెడతాం

**రాష్ట్ర మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరిక.**

**ముత్తుకూరు, మే 17 (ప్రజా జ్యోతి)** ఇరిగేషన్ శాఖలో జరుగుతున్న అవినీతి ,అక్రమాలపై తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతి అధికారులను కచ్చితంగా జైల్లో పెడతామని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన మండలంలోని వరకవిపూడి, కృష్ణపట్నం, పిడతా పోలూరు సాగునీటి కాలువల ప్రాంతాలను రైతులతో కలసి చూశారు. ఇక్కడ పనులు చేయకపోవడం పైన ఆయన వాస్తవాలు గుర్తించారు. అనంతరం మీడియాతో మాజీ మంత్రి కాకాణి మాట్లాడారు. 8 నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఆమోదించిన పనులను యుద్ధప్రాతిపదికన చేయాల్సి ఉండగా ఇప్పుడు ఆ పనులకు అగ్రిమెంట్లు తయారు చేస్తున్నారని ఆయన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై రాజకీయపరంగా విమర్శలు చేశారు. ఇరిగేషన్ శాఖలో పనులు చేయకుండానే అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రైతుల విజ్ఞప్తి మేరకు కాలవలు క్షేత్రస్థాయిలో పరిశీలించగా ఇక్కడ పనులు చేయకుండానే చేతివాటం ఏ విధంగా చూపించారో రైతులే వాస్తవాలు చెబుతున్నారని మాజీ మంత్రి పేర్కొన్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి అగ్రిమెంట్ చేసుకునే పథకం వేశారని మాజీ మంత్రి అన్నారు. కొత్తగా నియామకం కాబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెంట్రల్ డివిజన్లో కూర్చొని అగ్రిమెంట్లు చేస్తూ దొంగ బిల్లులు సృష్టిస్తూ ఉన్నారని మాజీ మంత్రి ఆరోపించారు. కనుపూరు కాలువలో భారీ అవినీతి



జరిగిందన్నారు. మనుషులతో కిలోమీటర్ పనులకు పది లక్షల రూపాయలు అంచనాల వేసి యంత్రాలతో కాలువకు ఇరువైపులా పనులు చేసినట్లు దొంగ బిల్లులు సృష్టించి ప్రజాధనం దోచుకున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. జిల్లా కలెక్టర్ మౌనంగా ఉండడం సమంజసంగా లేదన్నారు. వాస్తవాలు గ్రహించి కూటమి నాయకులపై చర్య తీసుకోవాలని మాజీమంత్రి డిమాండ్ డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులు ఎక్కడకి వెళ్లలేరని ఇక్కడే ఉద్యోగం చేయాలన్నారు. రిటైర్ అయిపోయిన సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ మంత్రి హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా విచారం జరిపి పనులు చేయకుండా దొంగ బిల్లు తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుంటలో పడి మతిస్థిమితం లేని యువకుడు మృతి

**హోళగుంద, మే 17, ప్రజా జ్యోతి న్యూస్ –** ఏమండల పరిధిలోని హెబ్బటం గ్రామ పొలాల్లోని పెద్ద వంక కుంటలో ఆలూరు మండలం మనేకుర్తి గ్రామానికి చెందిన బందిర్ల రవికుమార్ (26) అనే యువకుడు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందినట్లు హోళగుంద హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్ తెలిపారు. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆలూరు మండలం మనేకుర్తి గ్రామానికి చెందిన పెద్ద నరసప్ప కుమారుడైన రవికుమార్ (26) గత కొంతకాలంగా మతిస్థిమితం లేక బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే అప్పుడప్పుడు ఇంటి నుండి బయటకు వెళ్లేవాడు. కాగా, ఈనెల 13వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లిన రవికుమార్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల





గాలించారు. అయితే, ఆదివారం మే 17న ఉదయం హెబ్బటం గ్రామ పొలాల్లోని పెద్ద వంక కుంటలో రవికుమార్ మృతదేహం కనిపించింది. మతిస్థిమితం లేని రవికుమార్ కుంట వద్దకు నీరు తాగడానికి వెళ్లి, ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడి మరణించి ఉంటాడని మృతుడి భార్య కుప్పగల్లు. దివ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్ తెలిపారు.

# రాయలసీమను'రాయల్' సీమగా మార్చిన నాయకులు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్

**లిఅంకెం ఇందిరా ప్రియదర్శిని...!!**

**జి.కొండూరు :( మే 17,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండలంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని గారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ...యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతానికి రావడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అలాగేన ఏ ఎం సి ఏ లాంటి సుప్రసిద్ధ ఎయిర్ క్రాఫ్ట్ యుద్ధ విమానాల తయారీ కేంద్రం, మెట్ట మెదటిసారిగా 5వ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ మన రాయలసీమకు రావటం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడినవి మన రాయలసీమకు కూటమి ప్రభుత్వం తీసుకు వస్తుందన్నారు. కేంద్ర రక్షణ డి ఆర్ డి ఈ ఓ , ఏ డి ఏ లాంటి మరియు ఇతర సంస్థలు టాటా, ఎల్ అండ్ టి లాంటి కార్పొరేట్ దిగ్గజాలు ఈ యుద్ధ విమానాల తయారీ విధానంలో భాగస్వామ్యం అయ్యాయన్నారు. అలాగే 2028 నాటికి తొలి విమానాన్ని ఎగురవేసే విధంగా ముందుచూపుతో ఉండటం, ముందు ముందు ఇలాంటి చారిత్రాత్మక ఘట్టాలు మనం చూడబోతున్నాము అని కూటమి సారధ్యంలో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కృషితో మే15 వ తేదీ శుక్రవారం ఈ యూనిట్ కి శంకుస్థాపన జరగబోతుందన్నారు. ఈ యూనిట్ తో రాయలసీమ యువతకు వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు, అలాగే ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ గా రాయలసీమ విరాజిల్లుతోందన్నారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకున్న జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహి గా మిగిలిపోయారు, రాయలసీమను రాయల్ సీమగా మార్చిన ఘనత నారా లోకేష్ అని.. యువగళం పాదయాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఆ మాట నిలుపుకోవడానికి పనులను చేతల్లో చేసి చూపిస్తున్న నాయకుడు నారా లోకేష్ అన్నారు. రాయలసీమలో నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, పట్టించుకోకుండా రాయలసీమను రాళ్ళ సీమగా జగన్ రెడ్డి మార్చితే,




రాయలసీమకు అనేక పెట్టుబడులు తీసుకుని వచ్చి రాయలసీమను రాయల్ సీమగా లోకేష్ మార్చారన్నారు.

# యూనిట్ ఇన్ ఛార్జ్ ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బెజవాడ గణపతిరావు,బొర్రా హనుమంతరావు








**జి.కొండూరు :( మే 17,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు రెండు రోజుల పాటు జరిగిన యూనిట్ ఇంచార్జ్ ల శిక్షణ కార్యక్రమంలో జి.కొండూరు మండలం జి.కొండూరు యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతిరావు,అలాగే కవులూరు యూనిట్ ఇన్ ఛార్జ్ బొర్రా హనుమంతరావు లు పాల్గొని శిక్షణ తరగతులను శ్రద్ధగా ఆలకించి, ట్రైనర్లు చెప్పిన విషయాలను అవగాహన చేసుకున్నందుకు గాను గౌరవ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మరియు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించి బూత్ కన్వీనర్ లతో, నాయకులతో సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## గడ్డి మందు తాగి యువకుని ఆత్మహత్య

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం తండ్యాం పంచాయతీ శ్రీరాం నగర్ కాలనీకి చెందిన యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే వడగా గౌతమ్ (22) అనే యువకుడు గత కొన్నేళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. వ్యాధితీవ్రతను తట్టుకోలేక మే 5 వ తేదీన తండ్యాం గ్రౌండ్ వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ఇంట్లో ఎవరికి చెప్పకపోయినప్పటికీ మే 12 వ తేదీ అతని పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మే 17 వ తేదీ ఆదివారం నాడు మృతి చెందాడు. దీంతో తల్లి వడగా చంద్రకళ పిర్యాదు మేరకు స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## 20వతేదీన మెడికల్ షాపులు బంద్




**దువ్వూరు,మే 17 (ప్రజా జ్యోతి)** ఈనెల 20వ తేదీన మెడికల్ షాపులను బంద్ చేస్తున్నట్లు దువ్వూరు కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు కి తెలిపారు. ఈ–ఫార్మసీ, భారీ డిస్కౌంట్లు, నకిలీ మందులు, ఆన్లైన్ ఫార్మసీకి వ్యతిరేకంగా మెడికల్ షాపులను మూసి వేస్తున్నట్లు ఆదివారం అసోసియేషన్ అధ్యక్షుడు ఈపూరి సత్య నారాయణ, సెక్రటరీ రవ్వ అశోక్, కోశాధికారి షేక్ అమీర్ భాష పేర్కొన్నారు. కార్పొరేట్ షాపులు భారీ డిస్కౌంట్లతో జీవనోపాధి కోసం మందుల షాపులను నిర్వహిస్తున్న సామాన్య కెమిస్టుల పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మంచినీటి సదుపాయం కోరుతూ

**మొరలోవగ్రామ గిరిజనులు మోకాళ్ళతో వేడుకోలు.**



**అనంతగిరి మండలం. మే 17. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం రొంపల్లి గ్రామపంచాయతీ పరిధి మొరలోవ గ్రామగిరిజన ప్రజలకు మంచినీటి సౌకర్యం లేక అనేక సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కొండ కోనలు దాటి కొండల మధ్యలో నుండి చుక్క.చుక్క వస్తున్న నీరును అన్ని అవసరాలకు ఉపయోగించుకుంటున్నామని ఆవేదన చెందుతూ ఆదివారం నాడు గిరిజన ప్రజలు కొండల మధ్య మోకాళ్లతో నిరసన తెలుపుతూ మంచినీటి సౌకర్యం కల్పించాలని వేడుకున్నారు. అధికారులు స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## గోవధకు పాల్పడిన ఇద్దరి అరెస్ట్: 20 కేజీల మాంసం స్వాధీనం



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి** గొల్లప్రోలు:స్థానిక మండల పరిధిలోని చేందుర్తి ఎస్సీ పేటలో గోవధకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను గొల్లప్రోలు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఆదివారం (మే 17, 2026) తెల్లవారుజామున సుమారు 4 గం.ల సమయంలో గొల్లప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ నౌడ్ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ (నైట్ రౌండ్స్) నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అందిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు చేందుర్తి ఎస్సీ పేటలో తనిఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన కట్టమూరి గంగరాజు (తండ్రి: ముస్సలయ్య), గండేటి అప్పారావు (తండ్రి: ఎర్రయ్య) తమ ఇంటి సమీపంలో గల ఖాళీ స్థలంలో ఒక దూడ పిల్లను వధించారు. ఆ మాంసాన్ని విక్రయించే ఉద్దేశంతో వారిద్దరూ పంచుకుంటుండగా పోలీసులు దాడి చేసి, రంగుముద్రతో పట్టుకున్నారు. వారి నుంచి సుమారు 20 కేజీల మాంసాన్ని స్వాధీనం చేసుకుని, నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితులపై గోవధ నిషేధ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మాంసాన్ని పోలీసులు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వి‌ఆర్వో) సమక్షంలో గోతి తీసి పాతిపెట్టారు.

## హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ సంచలన నిర్ణయం.. టోల్ టాక్స్ వసూళ్ల కోసం కొత్త చట్టం..!

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి వేదికగా అంతర్జాతీయ రాజకీయాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ జలసంధి గుండా ప్రయాణించే నౌకల కోసం త్వరలోనే ఒక సరికొత్త వ్యవస్థను అమలు చేయనున్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటిం చింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, జలసంధిని దాటే నౌకలపై ప్రత్యేకంగా 'టోల్ పన్ను' విధించనున్నారు. యుద్ధ నష్టాలను భర్తీ చేయడానికి, తమ సముద్ర తీర రక్షణ వ్యయాన్ని రాబట్టుకోవడానికే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు ఇబ్రహీం అజీజీ తెలిపిన వివరాల ప్రకారం.. నౌకాయానం మరింత క్రమబద్ధీకరించడానికి ఇరాన్ ఒక కొత్త ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఈ వ్యవస్థ ద్వారా నౌకల కోసం ప్రత్యేక నిర్దేశిత మార్గాలను సృష్టించనున్నారు. అలాగే సముద్ర మార్గంలో కల్పించే నిర్దిష్ట సేవలకు గానూ ప్రత్యేక రుసుములను వసూలు చేస్తారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

**బనగానపల్లె పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు ఆటో ను తాడుతో లాగుతూ నిరసన తెలిపిన సిపిఐ నాయకులు ఎన్నికల హామీ విస్మరించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపరాన్ని నిరసిస్తూ సిపిఐ బనగానపల్లె మండల సమితి ఆధ్వర్యంలో కొండపేట నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ఆటోను తాడుతో లాగుతూ నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి మాట్లాడుతూ.**







**బనగానపల్లె:మే=17 ప్రజాజ్యోతి** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని ఇన్నిసార్లు పెంచుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదని విమర్శించారు. దేశంలో, ప్రజల రక్తాన్ని పిండి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల కేవలం వాహనదారులకే కాదు, సామాన్య ప్రజల జీవితమంతా తీవ్ర ప్రభావానికి గురవుతోందని రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పంటలు సాగు చేయడం భారంగా మారిందని ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు అందరూ ఈ ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని పెట్రోల్, డీజిల్పై భారీ పన్నులు విధించి ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. 'ప్రజల బాధలు పట్టని మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ పాలన వైపు నెడుతోందని ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయిందని. సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు శివ నాగయ్య ఏఐఎస్ఎఫ్ బనగా నపల్లె మండల అధ్యక్షుడు మతేష్ మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లేశ్వరమ్మ స్వరూప సిపిఐ నాయకులు సుబ్బయ్య రవి మహిళా నాయకులు నరసమ్మ మహాలక్ష్మి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## కొంతంగి గ్రామంలో అగ్ని ప్రమాదం బాధిత కుటుంబాలను పరామర్శించిన మురళీరాజు



**కాకినాడ జిల్లా మే 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రతిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగి గ్రామంలో కుంచే వీర్రాజు ,కుంచే ఆనందరావు తాటాకు ఇల్లు ఇటీవల కాలంలో అగ్ని ప్రమాదంలో కాలిపోవడం జరిగింది అగ్ని ప్రమాద బాధిత రెండు కుటుంబాలను పరామర్శించి ఆ ఒక్కొక్క కుటుంబానికి 10,000 రూపాయలు చెప్పిన రెండు కుటుంబాలకి 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి రెండు కుటుంబానికి ధైర్యం చెప్పి భవిష్యత్తు రోజుల్లో ఈ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు,ఈ కార్యక్రమంలో కొంతంగి మాజీ సర్పంచ్ గింజల కొండబాబు ,శంఖవరం మాజీ జడ్పిటిసి ఈగల అప్పారావు ,అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ ,ఎడ్ల సత్యనారాయణ ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోన బాబ్జి ,ఈగల మాణిక్యాలరావు ,గింజల లోవరాజు ,కుంచే రత్నాలు ,ఎందుగుబిల్లి జాను ,గుమ్మిడి సూరిబాబు ,నేతల రాంబాబు ,నేతల వరప్రసాద్ ,వాతాడ సింహాచలం ,జువ్వల దొరబాబు ,కోన బాబ్జి ,వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు మున్సిపాలిటీలో 23కు పెరిగిన వార్డుల సంఖ్య




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపాలిటీలో వార్డుల సంఖ్య 20 నుంచి 23కు పెరిగింది. కమిషనర్ శ్రీనివాసులు , డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఈ మేరకు ఆదివారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. జనాభా నిష్పత్తి, భౌగోళిక పరిస్థితుల ఆధారంగా ఈ వార్డుల పునర్విభజన ప్రక్రియను చేపట్టారు.ఈనెల 25 లోపు సలహాలు, సూచనలకు అవకాశం: ప్రస్తుతం ప్రకటించిన వార్డుల విభజనపై స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ సలహాలు, సూచనలు లేదా అభ్యంతరాలను తెలియజేయవచ్చు అని ఎవరైనా లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను అందజేయాలనుకుంటే, ఈనెల 25వ తేదీ లోపు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించబోమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ శాఖలో సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల తోనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 17 (ప్రజా జ్యోతి)** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నాయబ్ రసూల్ మరియు జిల్లా అధ్యక్షులు బి. న్. నాగ సుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో వేటి చాకిరీ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారి సర్వీస్, విద్యా అర్హత ఉన్న వారిని తక్షణమే ఆ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డిస్కం ఉపాధ్యక్షులు శీలం సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ లైన్మెన్ పోస్టులు మరియు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులు నాగ మల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు అన్లిమిటెడ్ మెడికల్ పాలసీ వర్తింపజేయాలని వారు తెలిపారు. మైదుకూరు డివిజన్ అధ్యక్షులు బండి రామ్మోహన్ మాట్లాడుతూ మైదుకూరు డివిజన్ పరిధిలోని జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసి కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని వారు తెలియజేశారు. మైదుకూరు డివిజన్ పరిధిలో ఓఎం కార్మికులను గత పది నెలల నుండి ప్రమోషన్లు కల్పించలేదని వారు తెలియజేశారు. కాశీ నాయన, కలసపాడు సెక్షన్ల కు లైన్ ఇన్స్పెక్టర్ అదనపు పోస్టులు కేటాయించాలని వారు తెలియజేశారు. జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ మాట్లాడుతూ మైదుకూరు డివిజన్ నందు ఒక ఫోర్ మెన్ పోస్టును కూడా కేటాయించాలని వారు తెలిపారు. అలాగే ఎస్.ఎల్.ఐ పోస్టులు కూడా కేటాయించాలని వారు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలోప 3 డిఏ లను వెంటనే విడుదల చేయాలని వారు తెలిపారు. పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని వారు తెలియజేశారు.

# అంతర్జాతీయ-డిఫెండర్స్" అవార్డ్ నూ అందుకున్న ఐ.హెచ్.ఆర్.ఎఫ్ ఆం.ప్ర రాష్ట్ర డైరెక్టర్ టీ.అంజినయ్య





**ఎమ్మిగనూరు మే 17(ప్రజా జ్యోతి):** గోవా రాష్ట్రములో మాండవి నది మార్గం గుండా క్రూజ్ లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నిర్వహించిన "అంతర్జాతీయ – డిఫెండర్స్ అవార్డ్స్" ప్రోగ్రామ్ లో ఐ.హెచ్.ఆర్.ఎఫ్ నేషనల్ చైర్మన్ ఉ ఫౌండర్,హైకోర్టు అడ్వకేట్ శ్రీ కొంగర అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, అయన మాట్లాడుతూ ఈ మన ఐ.హెచ్.అర్.ఎఫ్ సంస్థ ను ఈ 2014లో ముగ్గురితో స్టార్ట్ చేసి నేటికీ దాదాపు 18 వేల మంది సభ్యులుగా ఉండడం హర్షించదగ్గ విషయం.ఈ మన సంస్థ చాలా వరకు సమాజంగౌరవించదగ్గ, అర్శించదగ్గ విషయము. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన,అక్రమాల పైన,మానవ హక్కులకు,బాల్య వివాహాలు అరికట్టే దిశగా, గృహ హింస కు పాల్పడుతున్నా మహిళ లకు రక్షణ గా నిలుస్తూ,ఇలా ప్రతి రంగంలో మానవ హక్కుల కు భంగం వాటిల్లితే...? అక్కడ నష్టం జరిగిన వ్యక్తి యొక్క గొంతుకగా,చేదోడు వాడొడుగా, అండగా, న్యాయ స్థానాల దృష్టికీ, మానవ హక్కుల సంస్థ, లోకాయుక్త సంస్థ ల దగ్గరికి తీసుకెళ్లి వారికీ న్యాయం చేసే దిశగా వారికీ అండగా నిలబడాలని సంస్థలోని సభ్యులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్.సంస్థ గతం నుంచి వర్క్ చేస్తున్న సభ్యులకు, మరియు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న టీ.అంజినయ్య గారికి కూడా ప్రత్యేకముగా వారి సేవలను,సమాజంలో తమవంతు గా ప్రజలకు అందుబాటులో ఉంటూ సోషల్ మీడియా,అవైర్ నెస్ పట్ల తమ విధులను చక్కగా నిర్వర్తిస్తున్నందుకు, వివరిస్తూ మానవ హక్కులకు భంగం బాధ్యత వాటిని వెంటనే లీగల్ అడ్వైజర్ల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనలు సలహాలు మేరకు బాధితుల పక్షాన నిలబడి ముందుకెళ్తా ఉన్నారు. అందుకు గాను గాను మరియు చాలా విషయాలపైన అవగాహన,తాను ఆం.ప్ర రాష్ట్రములో డైరెక్టర్ గా ఉన్న టి.అంజినయ్య కూ ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంస్థ అతనీ విశిష్ఠ సేవలను గుర్తించి అంతర్జాతీయ "డెఫండ్–అవార్డు,షీల్డ్, సర్టిఫికెట్ నూ ఇచ్చి శాలువాతో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు అఫ్ ఇండియా స్టాండింగ్ కౌన్సిల్ ఏం.హెచ్.ఎ చేసి చాలా విలువైన కేంద్ర కేబినెట్ లో ఉన్న పలువురు కేబినెట్ మినిస్టర్స్ కూడా ప్రత్యేక సలహాదారులుగా అడ్వకేట్ శ్రీ డా!! ఎస్.రాఘుసందేశ్ సేవలు అందిస్తున్నారు. వారి చేతుల మీదుగా ఐ హెచ్ ఆర్ ఎఫ్ నేషనల్ చైర్మన్ అండ్ వ్యవస్థాపకులు శ్రీ కె.అనిల్ కుమార్ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ లో దేశ వ్యాప్తంగా వివిధ చాలా క్లిష్టమైన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత,కేంద్ర క్యాబినెట్ మినిస్టర్ రాజనాథ్ సింగ్ లాంటి మేధావుల సమస్యల పలు కేసులపై సుదీర్ఘముగా న్యాయ సేవల్లో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించిన ఘనత చరిత్ర పటిమ ఉన్న వ్యక్తిగా ఎస్.రాఘుసందేశ్ గారి విశిష్ట సేవలను అందించిన ఆయన మాట్లాడుతూ మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంస్థ లో ఉన్న సభ్యులకు క్రిటికల్, క్రిమినల్ కేసులను నాకు వివరిస్తే నా వంతు సహకారం మన సంస్థ లో ఉన్న వారికీ ఎల్లప్పుడు సహాయ,సహకారాలు నా వంతు నేషనల్ లీగల్ అడ్వైజర్ గా తప్పకుండా అందిస్తానని ఆయన "అంతర్జాతీయ –డిఫెండర్స్ అవార్డ్స్ " వేదికగా దేశవ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల వ్యాప్తంగా, జిల్లాల వ్యాప్తంగా వచ్చిన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సభ్యులకు భరోసా తెలియజేయడం జరిగింది. తదనంతరం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు గారూ డిజిటల్ వెబ్సైటు క్రియేట్ చేసిన మన ఐ.హెచ్.ఆర్.ఎఫ్ సంస్థ ను డిజిటలైజేషన్ గా చేయాలనీ ఇప్పటి నుండి మనము చేసిన, చేయబోయే ప్రతి ప్రోగ్రామ్ లను వెబ్సైటు లో ఉంచటం జరుగుతుంది. కావున ఈ వెబ్సైటు ను ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథి సుప్రీంకోర్టు అడ్వకేట్ ఉ ఐ.హెచ్.ఆర్.ఎఫ్ నేషనల్ లీగల్ అడ్వైజర్ శ్రీ డా!! ఎస్.రాఘుసందేశ్ గారీ చేతుల మీదుగా వెబ్ సైట్ లాంచ్ చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో ,సుప్రీంకోర్టు న్యాయ వాదూరాలు బెన్ని మేడం," హైదరాబాద్ ఎన్.అశ్వని,సురేష్,మోహన్,వరంగల్ ఉదయ్, అడ్వకేట్స్ అభిలాష్,భాస్కర్, హరి, ఐ.హెచ్.ఆర్.ఎఫ్ బృందం మీడియా మిత్రులు, పత్రికా విలేకరులు, ఐ. హెచ్.ఆర్.ఎఫ్ సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వీఆర్పీఎస్ డిమాండ్**

**ఆలస్యం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తాం: జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు**

**హాలహర్విలో వాల్మీకుల 'మేలుకొలుపు' సమావేశం**

**హాలహర్వి మండలం. ప్రజాజ్యోతి న్యూస్ మే,17:-** మండల కేంద్రంలో గోవిందమ్మ గుడి దగ్గర ఆదివారం హాలహర్వి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న వాల్మీకుల మేలుకొలుపు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి హక్కుల పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు.చారిత్రక హక్కును పునరుద్ధరించాలి. గతంలో వాల్మీకులకు ఎస్టీ జాబితాలో స్థానం ఉండేదని, అయితే తర్వాతి కాలంలో దాన్ని తొలగించడంతో ఈ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వాల్మీకులు అత్యంత వెనుకబాటుతనానికి గురవుతున్నారని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న చారిత్రక హక్కును ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.భారత దేశంలో ఏ రాష్ట్రంలో చూసినా వాల్మీకులు ఎస్సీలుగానో, ఎస్టీలుగానో ఉన్నారన్నారు. ఒక్క మన తెలుగు రాష్ట్రాలలో మాత్రం రాజకీయ కుట్రలకు బలిపశువులుగా మారి ఏజెన్సీ, మైదాన ప్రాంతమంటూ విడదీసి వాల్మీకులను బీసీలుగా చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిన వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి తమ డిమాండ్లను విన్నవిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాల్మీకి విగ్రహం నికి పూల మాలవేసి బై క్ ర్యాలీ నిర్వ హి ంచారు. అ లాగే మం డలం నూ తన కమి టీని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో వీఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, ఆలూరు తాలూకా అధ్యక్షులు వీరాం జనేయులు, తాలూకా ఉపాధ్యక్షులు అర్ధగిరి శ్రీనివాసులు, ఆలూరు మండల అధ్యక్షులు వరుణ్, హాలహర్వి మండల నాయకులు గోపాల్ కృష్ణ,కర్ణ,కృష్ణ, మల్లి కార్జున, బాపురం కృష్ణ, ఎంపీటీసీలు గోపాల్ , అన్నమయ్య, నాగరాజు,సుంకన్న, రామయ్య, జయరాం, రామాంజనేయు లు,కురవల్లి శివ, వన్నూరప్ప,వన్నేష్ తదితరులు పాల్గొని వాల్మీకుల ఐక్యతను చాటారు.



# సమానత్వం ప్రజాస్వామ్యం కోసం నేటి యువత త్యాగాల బాట నడవాలి

**యువజన సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షులు జి.చంద్రశేఖర్ పిలుపు.**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 17 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణం యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా తరగతులు యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ముడియం .చిన్ని అధ్యక్షతన జరిగాయి. యువజన సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షులు జి.చంద్రశేఖర్ క్లాసులు ప్రారంభిం చి మాట్లాడుతూ... చెడ్డ అలవాట్లకు, లంచగొండితనానికి వ్యతిరేకంగా నేటి యువత ఉద్యమించాలని తెలిపారు. డిజిటల్, క్వాంటం టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, ఆటో మిషన్ టెక్నాలజీ పెరిగిన, చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరుగుతోందని, పాలకులు సమాజాన్ని సమానత్వం వైపుగా పాలనను నడిపించడంలో విఫలం చెందారన్నారు. కులం, మతం పక్షపాతం లేని పాలన కోసం యువత ఆరాటపడుతోందని అన్నారు. యువత గౌరవప్రదమైన సామాజిక జీవితాన్ని కోరుకుంటుందని, "జెడ్ జనరేషన్ ఉద్యమం" శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, మీదుగా భారత దేశంలోకి ప్రవేశిస్తుందని పాలకులను ఆయన హెచ్చరించారు. తమిళనాడు ఎన్నికలో ప్రభుత్వాల మార్పుకు యువత కీలక పాత్ర పోషించిందని తెలిపారు. యువతరం అసంతృప్తి ఉద్యమంగా మారి రాజకీయాలను సోషలిజం వైపుగా నడిపిస్తాయని తెలిపారు. సమానత్వం, ప్రజాస్వామ్యం కోసం నేటి యువత త్యాగాలబాట నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, జి.సునీల్ కుమార్, ఆర్. నరసింహులు, సుందరయ్య, నాగేంద్ర, రత్నం, బాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి.వెంకటేష్, ఎన్.వీరయ్య, సిఐటియు నాయకులు ఎన్.భైరవ ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఆరోపణలకు ఎమ్మెల్యే కూన రవికుమార్ కౌంటర్

- తోటాడ ,అక్కివరం భూములపై తప్పుడు ఆరోపణలు తగదు
- బాబాజీ మఠం భూములతో ప్రభుత్వానికి ఎటువంటి సంబంధ లేదు
- న్యాయస్థానాలు సైతం జిరాయితీ భూమిగా స్పష్టం చేశారు
- రైతుల భూములను ప్రభుత్వ భూములు అనడానికి వైసీపీ మేఘాలు ఎవరు
- రాజకీయ కక్షతో ప్రజలను త్రపుద్రోవ పట్టిస్తున్న వైసీపీ నాయకులు
- రైతులను,బాబాజీని బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదు
- రైతులకు నేను ఎల్లవేళలా అండగా ఉంటా
- అభివృద్ధి చూసి ఓర్వలేక నియోజకవర్గ ఇంచార్జి చింతాడ తనపై దుష్ప్రచారం చేస్తున్నారు
- దమ్ముంటే నేను అంగుళం భూమిని ఆక్రమించానని నిరూపించండి
- వైసిపి హయంలో బ్లాక్ మెయిల్ చేసి లక్షల ఎకరాలు 22 ఏ లో పెట్టారు
- ప్రజల సౌకర్యాల కోసం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు
- వైసిపి నేతలకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** తోటాడ అక్కివరం ప్రాంత భూములపై కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు పై , వైసిపి పాలనలో జరిగిన బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, రియల్ ఎస్టేట్ దందాలు, రైతులపై బెదిరింపుల రాజకీయాలపై ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ మండిపడ్డారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తరోడ్డు జంక్షన్, అక్కివరం పంచాయతీ, తోటాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 121లో ఉన్న సుమారు 200 ఎకరాల భూమి జీరాయితీ భూమి అని జిల్లా కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు అన్ని న్యాయస్థానాలు స్పష్టంగా తీర్పులు ఇచ్చా యన్నారు.తహసీల్దార్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ కౌన్సిల్ వరకు ప్రతి అధికార సంస్థ కూడా ఈ భూములు జీరాయితీ భూములేనని ధృవీకరించిందన్నారు.అయినా కూడా కొంతమంది వైసీపీ నాయకులు రాజకీయ కక్షతో, దోపిడీ ఆశతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు" అని మండిపడ్డారు.బాబాజీ మఠంపై జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా ఖండిస్తూ, ఈ మఠం ఎండోమెంట్స్ శాఖకు, దేవాదాయ శాఖకు సంబంధించినది కాదు , ఒక ప్రైవేట్ మఠం. ములక్ దాస్ బాబాజీ స్థాపించిన ఈ మఠానికి వారి పూర్వికుల ఆస్తిని దానంగా ఇచ్చారు. అప్పటి నుండి పదకొండు మంది బాబాజీలు పరంపరగా కొనసాగిస్తూ వచ్చారు. ప్రస్తుతం లక్ష్మీదర్ దాస్ బాబాజీ పన్నెండవ పీఠాధిపతిగా ఉన్నారు. సుప్రీంకోర్టే ఈ భూములు బాబాజీ వ్యక్తిగత హక్కులలో భాగమని స్పష్టంగా చెప్పింది" అని పేర్కొన్నారు."దేశం నలుమూలల నుండి వచ్చే స్వామీజీలు, బాబాజీలు, సన్యాసులకు వసతి కల్పించడం, హిందూ ఆచారాలను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేయడం కోసం ఈ భూములు తరతరాలుగా ఉపయోగపడుతున్నాయన్నారు. ఇది గుడి ఆస్తి కాదు... బాబాజీ సొంత హక్కుల ఆస్తి" అని స్పష్టం చేశారు.కొంతమంది వైసీపీ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి రైతులను, బాబాజీని బ్లాక్‌మెయిల్ చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. "కొంతమంది దోపిడీ నాయకులు కోట్ల రూపాయల దందాలు చేసేందుకు రైతులను భయపెడుతున్నారు. ప్రభుత్వ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు ఇస్తున్నారు. అక్కడ ఇళ్లు కట్టుకున్న సామాన్య ప్రజలను వేధించి డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు. సనపల నారాయణరావు లాంటి వ్యక్తులను గూండాల్లా పంపించి నిర్మాణాలు చేసుకునే వారిపై దాడులు చేయిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనపై చేస్తున్న ఆరోపణలకు సవాల్ విసురుతూ కూన రవికుమార్ మాట్లాడుతూ, "ఇక్కడే బాబాజీ , రైతులు ఉన్నారు వారినే అడగండి. నాకు ఒక్క అంగుళం భూమి అయినా ఎవరైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. బెదిరించి భూములు లాక్కోవడం వైసీపీ నాయకులకు చెందుతుందన్నారు. వైసిపి హయంలో రైతులను బ్లాక్ మెయిల్ చేసి లక్షల ఎకరాలు 22 ఏ లో పెట్టారని ఆరోపించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తన పేరుతో గానీ , కుటుంబ సభ్యుల పేరుతో అయినా అక్కడ ఒక్క సెంటు భూమి ఉందని నిరూపించగలరా?" అని సవాల్ విసిరారు. తాను ఆ ప్రాంతానికి వెళ్లిన ప్రతీసారి అక్కడి ప్రజలు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా వినతులు ఇస్తే గ్రామ సభ తీర్మానం ద్వారా ప్రజల కోరిక మేరకు రోడ్లు వేశామన్నారు. ప్రజల అవసరాల కోసం చేసే పనులను తప్పుద్రోవ పట్టించే బుద్ధి వైసిపి నాయకులకు ఉందని మండిపడ్డారు. అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గం అంతా సీసీ రోడ్లు ,బీటీ రోడ్లు వేశాం ,గత ప్రభుత్వానికి చేతకాని పనులను పూర్తి చేశాం.గత వైసీపీ ప్రభుత్వం ఒక కిలోమీటర్ కూడా పూర్తి చేయలేని రోడ్లను మేము పూర్తి చేశాం. దాదాపు 78 కిలోమీటర్ల రోడ్లను రూ.800 కోట్లతో అభివృద్ధి చేశాం" అన్నారు."కొత్తరోడ్డు ...

## ప్రగతి మైత్రి మహిళ సంఘం అధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక డే

**గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి):** ఆదివారము ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ప్రగతి మైత్రి మహిళ సంఘం అధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక డే ను హెచ్ఐవి/ఎయిడ్స్ తో మరణించిన వారిని గుర్తు చేసుకుంటూ ,"మేము గుర్తించుకొంటాం,మేము అవగాహనతో ముందుకు వెళుతాము, మేము చర్య తీసుకుంటాం" అనే నినాదం తో వారి స్మృతి చిహ్నంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ వెళ్ళి కొవ్వొత్తు ల వెలుగుతో నివాలర్పించడ ము జరిగింది. ఈ కార్యక్రమా న్ని ప్రతి మే మూడవ ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నేషనల్ క్యాండిల్ లైట్ స్మారక డే గా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకు లు ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. నూర్జహాన్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏరియా ఆసుపత్రి డాక్టర్ లు, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది, ఐ సి టి సి కౌన్సిలర్ ప్రసాద్, ప్రగతి మైత్రి మహిళ సంఘం ఏఎన్ఎం నజుమున్ని సా, ఔట్ రీచ్ వర్కర్ లు వి. లక్ష్మీ దేవి, లక్ష్మీపతి, భూలక్ష్మి, ఎల్లమ్మ , మంగమ్మ , ట్రాన్స్జెండర్లు, సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.



## అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఎయిడ్స్ బాధితులకు నివాళి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 17 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీ పరిది లో డి హెచ్ యస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ కారణంగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ పై సమాజంలో ఇంకా అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ బాధితులను వివక్షకు గురి చేయకుండా వారికి మానవత్వంతో సహకారం అందించాలని పిలుపునిచ్చారు. వ్యాధి నియంత్రణకు జాగ్రత్తలు, పరీక్షలు మరియు సమయానికి చికిత్స ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీకాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీ మురళి కృష్ణ అట్లూరు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. యంగయ్య తొట్టిగారిపల్లి, హెల్త్ సూపెర్వైసోర్ శివరామిరెడ్డి గోపవరం,హెల్త్ అసిస్టెంట్ జనర్ధన ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనువాసులు, క్లస్టర్ లింక్ వర్క్ కవిత,ఆర్ కె యస్ కె భారతి, పీర్ ఏడక్టర్ ఉన్నరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెంట్ లేకపోతే జరిమానా తప్పదు

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 17 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని కరమలవారిపల్లి క్రాస్ రోడ్డులో ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ప్రజల భద్రత కోసమే ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## లోవ తలుపులమ్మ క్షేత్రంలో భక్తుల రద్దీ.. రూ. 7.87 లక్షల ఆదాయం



**కాకినాడ జిల్లా తుని మండలం (ప్రజా జ్యోతి)** లోవలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మే 17వ తేదీ ఆదివారం ఆలయ తెరుచు సమయమైన ఉదయం 5:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు సుమారు 28,000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీ విశ్వనాథ రాజు తెలిపారు.భక్తుల రాకతో ఆలయానికి భారీగా ఆదాయం సమకూరింది. వివిధ విభాగాల ద్వారా ఒకే రోజు మొత్తం రూ. 7,87,956/- ల ఆదాయం వచ్చినట్లు ఈఓ వివరించారు.ఆదాయ వివరాలు:పూజా టిక్కెట్లు: రూ. 4,27,580/-ప్రసాదాల విక్రయం: రూ. 2,38,630/-కాటేజీల అద్దె: రూ. 89,053/-వాహన పూజలు: రూ. 13,050/-కేశఖండన టిక్కెట్లు: రూ. 10,600/-ఇతర విరాళాలు (మిసిలేనియస్): రూ. 9,043/-ఆదివారం సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు లోవ క్షేత్రానికి క్యూ కట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## 20 నిమిషాల్లో ఛార్జ్.. 683 కి.మీ రేంజ్.. మహీంద్రా ఎలక్ట్రిక్‌పై రూ.2 లక్షల డిస్కౌంట్..!

భారతీయ ఆటోమొబైల్ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు క్రేజ్ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మహీంద్రా సంస్థ తన సరికొత్త ఎలక్ట్రిక్ కార్లను ఎక్కువ మంది వినియోగదారులకు చేరువ చేయడానికి మే 2026లో అదిరిపోయే డిస్కౌంట్ ఆఫర్లను ప్రకటించింది. ఈ భారీ ఆఫర్ లభిస్తున్న కార్ల జాబితాలో మహీంద్రాకు చెందిన మోస్ట్ స్టైలిష్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ 'మహీంద్రా బిఈ 6' ముందు వరుసలో ఉంది. కంపెనీ తన వీ2025 మోడల్స్ పై క్యాష్ డిస్కౌంట్ రూపంలో ఏకంగా రూ. 2 లక్షల వరకు బంపర్ డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. అయితే ఈ ఆఫర్ పరిమిత స్టాక్‌కు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్ 31 మే 2026 వరకు మాత్రమే వాలిడ్ అవుతుందని కంపెనీ స్పష్టం చేసింది. మరికొన్ని డీలర్‌షిప్‌ల వద్ద ఎక్స్ఛేంజ్ బోనస్ లేదా యాక్సెసరీస్ రూపంలో అదనపు బెనిఫిట్స్ కూడా పొందే అవకాశం ఉంది. కొత్తగా వచ్చే వీ2026 మోడల్స్‌పై డిస్కౌంట్లు చాలా తక్కువగా లేదా అసలు ఉండకపోవచ్చు. అందుకే కారు కొనే ముందు మీ దగ్గరలోని డీలర్‌ను సంప్రదించడం మంచిది.

# అఖిల పక్షం ఆధ్వర్యంలో నిరసనకు పిలుపు

**పోలవరం జిల్లాలో చింతూరు, కూనవరం, వీ ఆర్ పురం, ఎటపాకకు 2022 కట్ ఆఫ్ డేట్ పెంపు**

**ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు కి మాత్రం 2017 సర్వే నే కొనసాగించడం అన్యాయం :అఖిల పక్షం**



**వేలేరుపాడు :17 మే వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పరిధిలో ముంపునకు గురి అవుతున్న అర్హులైన కుటుంబాలను అనర్హులుగా పేర్కొనడం కటాఫ్ తేదీతో వందల మంది యువతీ యువకులకు పరిహారం ఇవ్వకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్న ప్రభుత్వానికి పోరాటాలతో బుద్ధి చెప్పాలన్నారు. ఈనెల 20న స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలియజేశారు. పోలవరం జిల్లాలో కట్ ఆఫ్ డేట్ ని 2022 కి పెంచి అదే పోలవరం ప్రాజెక్ట్ లో సమాధి అవుతున్న వేలేరుపాడు, కుకునూరు మండ లాలకు మాత్రం 2017 సంవత్సరాన్నే పరిగణలోకి తీసుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు,ఈ మండలాల్లో యువతకు భవిష్యత్తు లేకుండా చేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు,2017 సంవత్సరాన్ని ఆధారంగా చూపుతూ పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ చేయడం సమంజసం కాదన్నారు. సుమారు పదేళ్లు కావస్తున్న అదే సర్వేను ఆధారం చేసుకోవడం వలన వందల మంది నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆనాడు చేసిన సర్వేలో అనేక అవకతవకులు జరగటం వలన వందల మంది అనర్హులుగా పేర్కొన్నారని అన్నారు. ఆయా కుటుంబాలు అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ న్యాయం జరగలేదన్నారు. అవకతవకలు సరి చేయమని పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగిన , ప్రజాప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఆ తప్పుల తడకనే చూపిస్తూ నిర్వాసితుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఐటీడీఏ పీవో పాత్రికేయులతో మాట్లాడుతూ అనర్హుల జాబితా ఏ ఒక్కరికి ప్యాకేజీ రాదని చెప్పటం సమంజసం కాదన్నారు. మొదటి దఫా తరలిస్తున్న గ్రామాలలో అనర్హులుగా పేర్కొన్న అర్హులందరికీ ప్యాకేజీ ఇచ్చి తరలించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి నిర్వాసితునికి పరిహారం అందే వరకు గ్రామాలు ఖాళీ చేయరని తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో నిర్వాసితుల కుటుంబాలకు పోలవరం వలన జరుగుతున్న నష్టాన్ని తెలుసుకొని న్యాయం చేయాలన్నారు. అనర్హుల జాబితాలో అర్హులను గుర్తించడంతోపాటు తరలించే నాటికి18 సంవత్సరాల నిండిన యువతీ,యువకులకు ప్యాకేజీ ఇవ్వాలన్నారు,ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్,సన్నేపల్లి సాయిబాబు, సిపిఎం జిల్లా నాయకులు మడివి దుర్గారావు,సిపిఎం మండల కార్యదర్శి ధర్మ్మల రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ,వలగాని సమ్మయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎస్.కె గౌస్, జిల్లా నాయకులు సిరికొండ రామారావు,గడ్డాల ముత్యాలరావు,కరటం ముత్యాలరావు, కరటం వీరాస్వామి,బంధం అర్జున్,కొత్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట పొలాల్లోకి దారి ఏర్పాటు చేయాలి







**తెలుగుగంగ కాలవకు వంతెనుఏర్పాటు చేయాలి**

**రైతు సమస్యలపై అధికారులు అంత నిర్లక్ష్యమా**

**సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్**

**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి మే 17** బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ సమీపంలో ఉన్న రా చెరువు క్రింద 100 ఎకరాల్లో రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారు. బ్రహ్మంగారి మఠం, బస్సాపురం మదిరెడ్డిపల్లి, యాదవ్ నగర్ గ్రామలకు చెందిన రైతులకు వ్యవసాయ భూములు ఉన్నాయని వాటి దగ్గరకు వెళ్లాలంటే దారి లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, సిపిఐ, మండల కార్యదర్శి పెద్దలపల్లె ప్రభాకర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ్ నగర్, మద్ది రెడ్డి పల్లె, బస్సాపురం ప్రాంతం చెందిన రైతులు తమ వ్యవసాయ వెళ్లేందుకు దారి లేక అవస్థలు పడుతున్నారని, అధికారులు ప్రజాప్రతినిధులు రైతు సమస్య పైన దృష్టి పెట్టాలని అనేకమార్లు రైతులు చెప్పిన పట్టించుకోవడంలేదని తెలుగు గంగ కుడి కాలువ వద్ద బ్రిడ్జి నిర్మించకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఒక ఇనుప కమ్మీపై రైతులు వెళుతుంటే అంత ఎత్తునుండి కింద పడితే ప్రమాదం సంభవిస్తుందని తెలిసి కూడా రైతులు గత్యంతరం లేక అదే బ్రిడ్జిపై రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా బ్రహ్మ సాగర్ కుడి కాలువ పై వంతెన నిర్మించకపోవడంతో రా చెరువు కింద వ్యవసాయ భూములు ఉన్న రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పొలం పనికి కూలీలు రావాలన్నా ట్రాక్టర్ రావాలన్నా ఎవరు రావటం లేదని చుట్టూ మూడు నాలుగు కిలోమీటర్లు తిరిగి రావాల్సిందేనని అదేవిధంగా ఎన్నో కష్టాలు పడి తీరా పంట చేతికొస్తే పంట కొనేందుకు వ్యాపారస్తులు బ్రిడ్జి లేని కారణంగా మా పంట కొనేందుకు ముందుకు రావడం లేదని మా దాన్యం మంతా కూడా దారి మార్గానికి చేర్చామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఈ ప్రాంత ప్రజల పైన దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అయన కోరారు.లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అయన హెచ్చరించారు.

# మట్టపర్రు గ్రామ అభివృద్ధికి వైసిపి చేసింది శూన్యం





**మట్టపర్రులో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన సభలో మంత్రి నిమ్మల.**

**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మే 17.** మట్టపర్రు గ్రామం గత టిడిపి ప్రభుత్వ హయాంలోనూ, నేడు కూటమి ప్రభుత్వంలో మాత్రమే అభివృద్ధి జరిగిందని గత వైసిపి ఐదేళ్ల పాలనలో మట్టపర్రు గ్రామానికి జరిగిన అభివృద్ధి శూన్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు, వేడంగి, మట్టపర్రు గ్రామాల్లో ఆదివారం 3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు శంఖుస్థాపనలు చేశారు. కాలువ రోడ్ వెంబడి ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్ ను స్వయంగా నడుపుతూ మూడు గ్రామాల్లో పర్యటించారు. గ్రామ ప్రజలు మహిళలు కూటమి నాయకులు మంత్రి నిమ్మ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేడంగి లో మహిళలు తమ ప్రాంతాలలో అడిగిన సమస్యల పై మాట్లాడుతూ వైసీపీ గత అయిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని అప్పులు మిగిల్చి వెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం లో ప్రాధాన్యతా క్రమంలో నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. మట్టపర్రు గ్రామంలో శంఖుస్థాపన అనంతరం జరిగిన సభలో. ఆయన మాట్లాడారు. మట్టపర్రు కు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మార్టేరు రోడ్ నుంచి గ్రామానికి ప్రధాన రోడ్డు నిర్మాణానికి కోటి 30 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో సిమెంట్ రోడ్ నిర్మాణం చేపట్టేలా టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతారన్నారు. కూటమి ప్రభుత్వంలోనే రోడ్ నిర్మాణం పూర్తిచేసే బాధ్యత నాదని, ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే నా సొంత డబ్బులు వెచ్చించి మరీ వేయిస్తానని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు. ఇదే రోడ్లో మరో 50 లక్షల తో డ్రైన్ పై బాక్స్ కల్వర్టు నిర్మిస్తామన్నారు. గ్రామంలో ప్రజలకు సురక్షిత నీరు అందేలా 50 లక్షల తో మంచినీటి పనులు జరుగుతున్నాయని చెప్పారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవి వచ్చిందంటే నియోజకవర్గ ప్రజలేనని, అందుకే మీ రుణం తీర్చుకునేలా రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నప్పటికీ నిధులు తీసుకు వస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయికతో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా పరుగులు పెడుతున్నాయని పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో ఏ యం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ ఉపాధ్యక్షులు దాసరి రత్న రాజు దేవళ్ళ రామకోటి దేవళ్ళ ప్రసాద్ జి సూర్యనారాయణ రాజు పి తులసి రావు జనసేన నాయకురాలు రియా బీజేపీ నాయకులు కపర్ది పి రామభద్రరాజు కె యస్ ఎన్ రాజు ఎంపీటీసీ వై వి నర్సింహా రావు రేఖపల్లి శ్రీనివాసరావు బాలం పురుషోత్తం కొట్టి రామం వై చంద్రశేఖర్ బి మంగయ్యానాయుడు కొండేటి ప్రసాద్ కొల్లు వెంకటరావు చెల్లబోయిన శ్రీనివాస్ కొర్రకూటి హరి నల్లి వంకటేశ్వర రావు దొమ్మేటి శ్రీనివాస్ ఎల్లమెల్లి వెంకటరావు బొలిశెట్టి విశ్వేశ్వరరావు బొలిశెట్టి నాగరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్,డీజిల్ ధరలు పెంపుపై సిపిఐ నాయకులు వినూత్న నిరసన



**గుంతకల్లు మే 17 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గుంతకల్లు సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యం లో లగేజ్ ఆటోకు,అంబులెన్స్ కు తాళ్లు కట్టి గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు లాక్కొని పోయి వినూత్న నిరసన చేపట్టి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడంతో రవాణా చార్జీలు పెరిగి పేద ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్ కమర్షియల్ గ్యాస్ ధరలను తగ్గించాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సహాయ కార్యదర్శి మురళి కృష్ణ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షు డు దాసరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి సూరి, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పుల్లయ్య, సిపిఐ నాయకులు ఉమర్ భాష, చితంబరి, ఏఐవైఎఫ్ నాయకులు నందకిషోర్, గడ్డం భాష, పాత గుంతకల్ హమాలి యూనియన్, ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్, మిల్ హమాలి యూనియన్, ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ప్రచారాలను నమ్మవద్దు: బీజేపీ మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్ ప్రసాద్

**హిందూ సంఘాల పేరుతో మోసాలకు పాల్పడితే ఊరుకోం**

**పార్టీ అధికారిక సమాచారం మండల అధ్యక్షుడి ద్వారానే లభిస్తుంది**



**ఎటపాక, మే 17 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ పేరుతో ఏజెన్సీ ప్రాంత ప్రజలను మోసం చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి బోగస్ ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని బీజేపీ ఎటపాక మండల అధ్యక్షుడు నలజాల శ్యామ్ ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... నియోజకవర్గ లేదా జిల్లా ఇన్చార్జీలమంటూ కొందరు తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారితో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గందరగోళం సృష్టిస్తే చర్యలు తప్పవు ఇతర జిల్లాల నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు ఒక హిందూ సంఘం పేరును అడ్డం పెట్టుకుని, తామే "బీజేపీ జిల్లా లేదా నియోజకవర్గ ఇన్చార్జీలు" అని చెప్పుకుంటూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని శ్యామ్ ప్రసాద్ మండిపడ్డారు. కేవలం స్వలాభం, వ్యక్తిగత ప్రచారం కోసమే అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. "ఎటపాక మండలానికి సంబంధించి పార్టీ కార్యక్రమాలు గానీ, అధిష్టానం నుంచి వచ్చే అధికారిక సమాచారం గానీ ఏదైనా ఉంటే అది కేవలం మండల అధ్యక్షుడి ద్వారానే ప్రజలకు, కార్యకర్తలకు చేరుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. తప్పుడు వ్యక్తులపై సమాచారం ఇవ్వండి బోగస్ హిందూ ధర్మ సంస్థల పేరుతోనో లేదా బీజేపీ ఇన్చార్జీలమంటూ బురిడీ కొట్టించే వారి మాటలను నమ్మి మోసపోవద్దని మండల ప్రజలను కోరారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే తనకు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదల కష్టాల్లో అండగా నిలిచిన పిన్నింటి భానోజీ నాయుడు

**- మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత**



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పరిసరాలలో ఏ పేదవానికి కష్టం కలిగిన తన కుటుంబ సభ్యులుగా భావించి, రాజకీయలకు అతీతంగా, నిస్వార్థంతో ఎన్నో ఏళ్లగా తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వస్తున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల రణస్థలం గ్రామంలో కర్లీ తౌడు కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన భానోజీ నాయుడు ఆ కుటుంబాన్ని ఓదార్చి, తన వంతు సహాయంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , పిన్నింటి పైడితల్లి నాయుడు , గులివిందల శంకర్ గారు, లంక రమణ , ప్రేమ్ , సూర్యనారాయణ , గోవిందు, సూరి ,కుప్పిలి అప్పారావు , సీతారాం , కేశవ, తానేష్ యువత పాల్గొన్నారు.

# భర్త వేధింపులు తాళలేక 8 నెలల గర్భిణి ఆత్మహత్య





అనుమానంతో రోజూ నరకం చూపించిన భర్త
చున్నీతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచిన సంధ్య
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**కూనవరం, మే 17 (ప్రజాజ్యోతి):** కుటుంబ కలహాలు, భర్త అనుమానం, నిత్య వేధింపులు ఒక నిండు గర్భిణి ప్రాణాన్ని బలితీసుకున్న విషాద ఘటన కూనవరం మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పుట్టబోయే బిడ్డను చూసుకుని ఆనందపడాల్సిన ఆ తల్లి, భర్త వేధింపులు భరించలేక కడుపులోని శిశువుతో సహా ప్రాణాలు విడిచింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూనవరం మండలం టేకులబోరు గ్రామానికి చెందిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బొడ్డు సంధ్య (27)కు అఖిల్‌తో 2019 మే 25న పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి ఇప్పటికే ఒక కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం సంధ్య ఎనిమిది నెలల గర్భవతి.గత రెండేళ్లుగా భర్త అఖిల్ మద్యానికి బానిసై, ప్రతిరోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్రంగా దూషించేవాడని సమాచారం. ఎనిమిది నెలల గర్భవతి అని కూడా చూడకుండా శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేయడంతో సంధ్య తీవ్ర మనస్తాపానికి గురైంది. భర్త వేధింపులు భరించలేక జీవితంపై విరక్తి చెందిన సంధ్య ఆదివారం (మే 17) ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ తన చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కూనవరం ఇన్‌చార్జ్ ఎస్ఐ షేక్ సాధిక్ కేసు నమోదు చేసి ప్రాథమిక విచారణ చేపట్టారు. ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు ఆధ్వర్యంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఎనిమిది నెలల గర్భిణి ఆత్మహత్య చేసుకోవడంతో టేకులబోరు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఉభయ గోదావరి జిల్లాల నాగవంశ సంక్షేమ సంఘం నూతన కమిటీల ఎన్నిక







- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు
- నాగవంశీయుల అవసరాల దృష్ట్యా కళ్యాణ మండపాల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత
- నాగవంశీయుల అభివృద్దే తన ధ్యేయం : రమణారావు

**ఉభయ గోదావరి , ప్రజాజ్యోతి న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల నాగవంశం సంక్షేమ సంఘం నూతన కమిటీలు ఎన్నిక ఏర్పాటు సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, అడ్ హక్ కమిటీ కన్వీనర్ కంటుభుక్తా రామానాయుడు ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ రమణారావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలలో నాగవంశీయుల అవసరాల దృష్ట్యా కళ్యాణ మండపాల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎక్కడైనా అనుకూల స్థలం గుర్తించినట్లయితే, స్థానిక కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు , ఎంపీల సహకారంతో ఆ స్థలాలను నాగవంశం కళ్యాణ మండపాల నిర్మాణానికి కేటాయించే విధంగా కృషి చేస్తామని వెల్లడించారు. అలాగే త్వరలోనే అవసరమైన నిధులతో కళ్యాణ మండపాల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నాగవంశీయుల అభివృద్దే తన లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సభలో కొత్తగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులను చైర్మన్ రమణారావు దుశాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు గా కాళ్ల శ్రావణ్ ,కార్యదర్శిగా బాయి వెంకట్రావు ,కోశాధికారి గా మద్దుల మురళి ,తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ పోలుబోతు సంజీవరావు ,కార్యదర్శిగా రాంబిల్లి పాపారావు ,కోశాధికారిగా. అన్నపు నాగభూషణం ఎన్నికయ్యారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు ను మర్యాదపూర్వకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూకల సత్యనారాయణ, గరక గంగాధర్, కంటుబోతు భాస్కర్, పోలుబోతు రమణ, కనకల సత్తిబాబు గాడు రాఘవ, జరజపు శ్రీనివాసరావు, రామేనా కేశవ, కనకాల సత్యనారాయణ, జరజపు సందీప్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, బేవర రాము, మొకర సోమినాయుడు, కాళ్ళ ఈశ్వర్ రావు, మరియు నాగవంశం కుల పెద్దలు, సంఘ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చాగలమర్రి మండల దూదేకుల సంఘం ఆధ్వర్యములో నగదు బహుమతులు అందజేత





**చాగలమర్రి , మే 17( ప్రజాజ్యోతి న్యూస్);** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో దూదేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు చైతన్య భారతి పాఠశాలలలో అందజేశారు.మొదటి బహుమతి హర్షితకు ఐదు వేల రూపాయలు , రెండవ బహుమతి మోమీనా కు నాలుగు వేల రూపాయలు , మూడో బహుమతి మహమ్మద్ రఫీ కు మూడువేల రూపాయలు , నాలుగో బహుమతి అస్మా బేగం కు రెండువేల రూపాయలు , ఐదో బహుమతి దస్తగిరి వెయ్యి రూపాయలు మరియు ఆరోవ బహుమతి గురులత కు వెయ్యి రూపాయలు అందజేశారు.ఇతర విద్యార్థులకు ప్రోత్సాహకంగా కాలేజీ బ్యాగ్ , పెన్నులు , పెన్సిల్ , ఎగ్జామ్ ప్యాడ్స్ , ప్రశంస పత్రాలు , దూదేకుల సంఘం షీల్డ్ తో పాటు శాలువలతో ఘనంగా సన్మా నించారు.ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల దూదేకుల సంఘం గౌరవ అధ్యక్షుడు రంగయ్య , మండల అధ్యక్షుడు లాలయ్య , ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య , ఆర్గనైజింగ్ కార్యదర్శి బెల్లంకొండ ఇమాములు , కోశాధికారి నాగేషు, యూత్ నాయకుడు డి.యం భాష , విశిష్ట అతిథులు నంద్యాల జిల్లా అధ్యక్షులు వాసవి దస్తగిరి ,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు ఆలమూరు దస్తగిరి , జింకల బాబు , దస్తగిరి , పాపయ్య , చిన్న పీరయ్య , దస్తగిరి ( ఎస్బిఐ) , కడప మన్నూరు అక్బర్ , హుస్సేని , అమీర్ , ఉయ్యాలవాడ బాబు మైదుకూరు రసూల్ ఉపాధ్యక్షుడు ఆళ్ళగడ్డ కాసింవలి , కోశాదికారి హుసేనప్ప డిజె దస్తగిరి , గబ్బర్ , చాగలమర్రి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ భద్రతకు ప్రజలే భాగస్వాములు




**బాపట్ల మే 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల పట్టణంలోని లక్ష్మి శ్రీనివాస కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 40 సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఆదివారం చీరాల డీఎస్పీ మహమ్మద్ మొయిన్ ప్రారంభించారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, తెలిపారు. సీసీ కెమెరాలు నేటి సమాజానికి మూడో కన్నులా పనిచేస్తూ నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టడం అభినందనీయమని ఎస్పీ అన్నారు. ఇతర కాలనీలు కూడా ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు. కాలనీ వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలు ప్రజల భద్రతతో పాటు పోలీసులకు దర్యాప్తులో సహకరించనున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ మహమ్మద్ మొయిన్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజల సహకారంతో మరింత ఫలప్రదంగా మారుతున్నాయని చెప్పారు. కాలనీ ప్రతినిధి బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులు, దాతల సహకారంతో ఈ ప్రాజెక్టను అమలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, యువకులు, పెద్దలు, దాతలు పాల్గొన్నారు.

## సెన్సస్ విధానాన్ని పరిశీలించిన జాయింట్ డైరెక్టర్



కాట్రేనికోన,ప్రజాజ్యోతి డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలోని కుండలేశ్వరం గ్రామంలో సెన్సస్ 2027 ఏవిధంగా చేస్తున్నారో పరిశీలించడానికి ఆదివారం సెన్సస్ జాయింట్ డైరెక్టర్ జి.వి. చంద్రకళ విచ్చేశారు. ఏమితోపాటు జిల్లా సెన్సెస్ ఇంచార్జ్ తరుణ్ హోట్కర్, హెచ్ ఎల్ బి నెంబర్ 43 ను ఆకస్మికంగా సందర్శించి ఏన్యూమరేటర్ ఏవిధంగాసర్వే చేస్తున్నారోపరిశీలించారు. సెన్సెస్ లో ఉన్న 33 క్వశ్చన్స్ ఆ ఇంటి యజమానిని ఏ విధంగా అడుగుతున్నారు అని ఎన్యుమరేటర్ ని అడిగి స్వయంగా తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్ సెన్సెస్ సర్వే పట్ల సంతృప్తి చెందారు.సెన్సస్ సర్వేలో ఏ గణన గృహాన్ని వదలకుండా పూర్తి పారదర్శకతతో త్వరితగతిన సర్వేను పూర్తి చేయవలసిందిగా ఎన్యుమరేటర్లకు సూచనలు జారీ చేశారు.అక్కడ ప్రజలకు సెన్సెస్ వల్ల ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ఆగిపోవని, అలాంటి అపోహలు పెట్టుకోవద్దని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన మండలం సెన్సస్ సూపర్వైజర్ జె వి వి సత్యనారాయణ, ఎన్యుమరేటర్లు వాండ్రపు రామకృష్ణ , గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లంక గ్రామాల దళిత అభివృద్ధి సంఘం తరుపున ఆర్థిక సహాయం



ముమ్మిడివరం ప్రజాజ్యోతి క్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం లంకాఫ్ ఠాణేలంక పంచాయతీ పరిధిలో లంక కాలువ గ్రామంలో పులిదిండి బాలకృష్ణ సతీమణి గౌరీ దేవి గత నెలలో పాము కాటు వలన అకాల మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న లంక గ్రామాల దళిత అభివృద్ధి సంఘం సభ్యులందరూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ,వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వారి ఇద్దరి ఆడబిడ్డల చదువుల నిమిత్తం సంఘం తరపున 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లంక గ్రామాల దళిత అభివృద్ధి సంఘం అధ్యక్షుడు గుర్రాల రాంబాబు మాట్లాడుతూ లంక గ్రామాలలో ఉన్న దళిత కుటుంబాలకు ఇటువంటి ఆపద సమయంలో సంఘం తరపున ఎంతోకొంత ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా మరి కొంత సంఘ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా ఇటువంటి ఆపద సమయంలోనే ఒక కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు పట్టా వీర వెంకట సత్యనారాయణ మాస్టారు, సంఘ ఉపాధ్యక్షులు నల్లా రాంజీ, మరియు సంఘ సభ్యులు నక్కా శ్రీనివాసు, మోర్త మహాలక్ష్మణ్ , కర్రి రాంబాబు, గుత్తాల వరప్రసాద్, గుర్రాల చిట్టిబాబు, ఉల్లింగ ప్రకాష్, ఉల్లింగ ఏడుకొండలు, పాము పురుషోత్తం, గెల్లా సత్యనారాయణమూర్తి, పులిపిండి శ్రీనివాసరావు, దాసరి నారాయణరావు, పులిపిండి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయం కార్యక్రమంలో పాల్గొన్న జనసేన రేగేటి షణ్ముఖరావు.



ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం ఆదివారం శుభోదయం కార్యక్రమంలో భాగంగా. మార్కెట్ యార్డ్ బ్యాక్ ఉన్నటువంటి బాలాజీ నగర్ 3. అక్కడ నివసిస్తున్నటువంటి వాళ్ళ కోరిక మేరకు. పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగేట. షణ్ముఖరావు తో పాటు తన మిత్ర బృందం. పాల్గొనడం జరిగింది. బాలాజీ నగర్ త్రీ లో. వారి యొక్క సమస్యలను షణ్ముఖరావు దృష్టికి అక్కడ ప్రజలు తేవడం జరిగింది. రోడ్లు బాగా లేవు డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదు. అంటూ మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా. షణ్ముఖరావు మాట్లాడుతూ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది వాళ్ళు చేస్తే మంచిదే లేనియెడల రానున్న పంచాయత్ ఎలక్షన్ లో నేను పోటీ ఉంటాను మనం గెలుస్తాము మీరందరు సహాయ సహకారాలు నాకు అందిస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తాము. తదుపరి మనకున్నటువంటి సమస్యలు క్లియర్ చేస్తాను అని షణ్ముఖరావు ప్రజల సమక్షంలో మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షణ్ముఖరావు తో పాటు కాలనీవాసులు దాసు. మరియు శ్రీనివాసరావు. కొంతమంది కాలనీవాసులు. ఎడ్ల గోవిందరావు. గానుగుల కృష్ణ. సింహాచలం. వాళ్ల మురళి. రెయ్యన్న. సత్యనారాయణ. తిరుమలరావు.సోమేశ్వరరావు. చిరంజీవులు. మరియు శుభోదయం మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం.. మార్కెట్‌లోనే గుండెపోటుతో రైతు మృతి

**వరంగల్:** కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి మరీ పంటలు పండిస్తే ధాన్యం కొనే నాథుడు లేక అన్నదాతలు చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.వడ్ల కల్లాల్లోనే ప్రాణాలు విడుస్తున్నారు. తాజాగా వరంగల్ జిల్లానెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో గాజుల పెద్ద వెంకటేశ్వర్లు అనే రైతు ధాన్యం మార్కెట్‌లో హఠాత్తుగా గుండెపోటుతో మరణించాడు. రైతు వెంకటేశ్వర్లు వరి, మొక్కజొన్న సాగుడు చేశాడు.

# బడి పిలుస్తొంది ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరప్రియదర్శిని








**జి.కొండూరు :(మే 17,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలంలో స్థానిక ఎస్. ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల విద్యాశాఖ జి.కొండూరు మండల వారి సారధ్యంలో నిర్వహించిన బడి పిలుస్తోంది – చైతన్య విద్యారథంలో భాగంగా ప్రతి ఇంటింటికీ ప్రచారం నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని గారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: గవర్నమెంటు పాఠశాలలో చదివేది పేద విద్యార్థులే, అలాంటి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఎంతోమంది వద్దని చెప్పిన నారా లోకేష్ గారు విద్యాశాఖ ను తీసుకున్నారు. నారా లోకేష్ గారు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 15 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారు. రాష్ట్రంలో చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో తల్లికి వందనం కింద ఎంతమంది బిడ్డలు ఉంటే అంత మందికి జమ చేశారు . ప్రైవేటు పాఠశాలల కంటే మేరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను కల్పించడం, విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్, పుస్తకాలు, టెస్ట్ బుక్కులు, బెల్ట్, షూ అందజేస్తున్నారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూములు, ఎల్ఈడీ ప్యానెల్లు ఏర్పాటు చేసి వారికి అవసరమైన పాఠ్యాంశాలు చదువుకునే విధంగా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పోషకాలు అందించాలని ఉదయం రాగి జావ, మధ్యాహ్నం రకరకాల మెనుతో భోజనం, సాయంత్రం చిక్కి, ప్రతిరోజూ ఉడికించిన కోడిగుడ్డు అందిస్తున్నారు. నారా చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గారు నమ్మేది ఒకటే సిద్ధాంతం ఒక కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకుంటే వారాని చూసి మిగతావారు బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉంటారు. ఇటీవల మనమంతా చూసాం తెలుగు రాష్ట్రాల్లో పేరు పొందిన ప్రధాన దినపత్రికలో మెదటి పేజీ లో ప్రైవేటు విద్యాసంస్థల వార్తలే ఇన్ని సంవత్సరాల కాలంలో చూశాం, మెట్ట మెదటిసారి ప్రభుత్వ పాఠశాలల గురించి రాశారు. సమర్ధవంతమైన నాయకుడు, నాయకత్వం రాష్ట్రంలో ఉంటే ఎలాంటి మార్పులు విద్యావ్యవస్థలో చేయవచ్చు అనే దానికి ఉదాహరణే ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలు. వీగత ప్రభుత్వంలో 72, 78 శాతం ఉత్తీర్ణత సాధించగా, గత సంవత్సరం 81 % రాగా ఈ సంవత్సరం 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంతటి గొప్ప ఫలితాలు రావడానికి కారణం మంత్రి నారా లోకేష్ గారు, ఆయన విద్యావ్యవస్థలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు . జగన్ మెహన్ రెడ్డి హయాంలో ఒక్క టీచరు పోస్ట్ భర్తి చేయలేదు, విద్యార్థులకు సరిపడా టీచర్లు లేక చాలామంది పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యారు, కానీ నేడు ఆ పరిస్థితి లేదు . ఈ విద్యాసంవత్సరం మన జెడ్పీ పాఠశాలలో కుడా అద్భుతమైన ఫలితాలు వచ్చాయి, కావున బడి ఈడు వచ్చిన పిల్లలందరూ పాఠశాలలో ఉండాలి కావున తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి ఆర్థిక భారాన్ని మేసే కంటే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిపిస్తే వారు బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. ఈ ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారులు, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, థ అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య భారతి పాఠశాలలో కరస్పాండెంట్ మల్లిఖార్జునను సన్మానించిన దూదేకుల సంక్షేమ సంఘం సభ్యులు



**చాగలమర్రి , మే 17 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో దూదేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి హర్షితకు ఐదు వేల రూపాయలు , రెండవ బహుమతి మోమీనా కు నాలుగు వేల రూపాయలు , మూడో బహుమతి మహమ్మద్ రఫీ కు మూడువేల రూపాయలు , నాలుగో బహుమతి అస్మా బేగం కు రెండువేల రూపాయలు , ఐదో బహుమతి దస్తగిరి వెయ్యి రూపాయలు మరియు ఆరోవ బహుమతి గురులత కు వెయ్యి రూపాయలు అందజేశారు. ఇతర విద్యార్థులకు ప్రోత్సాహకంగా కాలేజీ బ్యాగ్ , పెన్నులు , పెన్సిల్ , ఎగ్జామ్ ప్యాడ్స్ , ప్రశంస పత్రాలు , దూదేకుల సంఘం షీల్డ్ తో పాటు శాలువలతో ఘనంగా సన్మానించారు. చైతన్య భారతి పాఠశాల కరస్పాండెంట్ మల్లిఖార్జున కు దూదేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల దూదేకుల సంఘం గౌరవ అధ్యక్షుడు రంగయ్య , మండల అధ్యక్షుడు లాలయ్య , ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య , ఆర్గనైజింగ్ కార్యదర్శి బెల్లంకొండ ఇమాములు , కోశాధికారి నాగశేషు, యూత్ నాయకుడు డి.యం భాష , విశిష్ట అతిథులు నంద్యాల జిల్లా అధ్యక్షులు వాసవి దస్తగిరి ,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు ఆలమూరు దస్తగిరి , జింకల బాబు , దస్తగిరి , పాపయ్య , చిన్న పీరయ్య , దస్తగిరి ( ఎస్బిఐ) , కడప మన్నూరు అక్బర్ , హుస్సేని , అమీర్ , ఉయ్యాలవాడ బాబు , మైదుకూరు రసూల్ , ఉపాధ్యక్షుడు ఆళ్ళగడ్డ కాసింవలి , కోశాదికారి హుసేనప్ప , డిజె దస్తగిరి , గబ్బర్ , చాగలమర్రి మండల కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి విద్యార్థినికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్

**విద్యార్థిని భవాని చదువుకు పేదరికం**

**అడ్డు కాదు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్,**



**కంబదూరు మే 17(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని ఐపార్సపల్లి గ్రామానికి చెందిన హనుమంతు, నాగలక్ష్మి, కుమార్తె భవాని అనే విద్యార్థిని అనంతపురం నగరంలోని అనంతలక్ష్మి కళాశాలలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తుంది. అయితే కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో కళాశాల ఫీజు చెల్లించలేక ఆమె చదువు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే తల్లి కి మతిస్థిమితం సరిగ్గా లేక కుమార్తె పలానా చదువు చదువు తుందని తెలియని పరిస్థితి, తండ్రి హనుమంతు, వయసు మీద పడడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. కుమార్తె చదువులు చదివించాలంటే వారికి ఆర్థిక స్తోమత సరిపోవడం లేదు ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన సూర్య నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు, టీచర్ గీతావాణి, రామాంజనేయులు, శ్రీనివాసులు, కలిసి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, దృష్టికి తీసుకెళ్లి ఆ విద్యార్థిని చదువు కొనసాగించేలా సహాయం చేయాలని కోరగా వెంటనే స్పందించిన బద్దే నాయక్, ఆ పేదింటి బిడ్డ చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చదువుకు అవసరమైన ఫీజు తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థిని భవిష్యత్తుకు అండగా నిలిచి ఆమె చదువు పూర్తి అయ్యేలా సహకరిస్తానని తెలిపారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, చేసిన ఈ సహాయస్ఫూర్తిని గ్రామస్తులు అభినందిస్తూ పేద విద్యార్థులకు ఎలాంటి దాతలు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం..!

**యాదాద్రి :** నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్–3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యూనిట్–3 పరిధిలోని టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దాంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న తెలంగాణ జెన్‌కో ఉన్నతాధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు తెలుసుకోవడానికి అంతర్గత విచారణకు ఆదేశించారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఇందిరా నగర్‌లో అవగాహన కార్యక్రమంలో**

**చింతకొమ్మదిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఎస్ ఐ శ్రీనివాసులు రెడ్డి**



**చింతకొమ్మ దిన్నె శ్రీరామ్ మే 17** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో ఆదివారం సాయంత్రం గంజాయి, మట్కా బెట్టింగ్ మరియు జూదం వంటి సామాజిక చెడులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఈ అక్రమ కార్యకలాపాల వల్ల కలిగే అనర్థాల గురించి చింతకొమ్మదిన్నె సి.ఐ బాల మద్దిలేటి మరియు పోలీసు సిబ్బంది వివరంగా తెలియజేశారు. గంజాయి వినియోగం, మట్కా బెట్టింగ్, జూదం వంటి అలవాట్లు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర హానికరమని పేర్కొంటూ యువత ఈ దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ఇటువంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు భవిష్యత్తులో కూడా ఇటువంటి సామాజిక చెడులను నివారించేందుకు పోలీసులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

## ఈవీఎంల భద్రతపై కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ

**బాపట్లలో ఈవీఎం**

**గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్**




**బాపట్ల మే 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజల విశ్వాసాన్ని కాపాడటంలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు బాపట్ల జిల్లా కేంద్రంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) గోదామును ఆదివారం జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో అమలవుతున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ద్వంద్వ తాళాల విధానం, అగ్నిమాపక పరికరాల అందుబాటు తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గోదాంపై 24 గంటల భద్రతా నిఘా కొనసాగుతోందని, ప్రతి నెలతో పాటు త్రైమాసిక వ్యవధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంను తెరిచి పరిశీలనలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఎన్నికలు పూర్తయ్యాక కూడా ఈవీఎంల నిర్వహణలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియ, తహశీల్దార్ షేక్ సలీమా, ఎన్నికల పర్యవేక్షకులు షఫి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్పీ బ్యాటింగ్ మెరుపులు - హెడ్ క్వార్టర్ జట్టుకు టైటిల్







**బాపట్ల మే 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోలీస్ అధికారుల్లో జట్టు భావన, ఉత్సాహం పెంపొందించడంతో పాటు పని ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం స్థానిక పోలీస్ క్రీడా మైదానంలో ఉత్కంఠభరితంగా సాగింది. చీరాల సబ్ డివిజన్ జట్టుతో జరిగిన ఫైనల్ పోరులో హెడ్‌క్వార్టర్ జట్టు విజయం సాధించింది. మ్యాచ్‌లో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకొని జట్టును విజయతీరాలకు చేర్చారు. హెడ్‌క్వార్టర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులు నమోదు చేయగా, చీరాల జట్టు లక్ష్యాన్ని చేధించలేకపోయింది. అనంతరం విజేత జట్టుకు ఎస్పీ ట్రోఫీ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందిపై మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. జిల్లాలోని పోలీస్ సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామని చెప్పారు. ఈ పోటీల్లో చీరాల, బాపట్ల, రేపల్లె సబ్ డివిజన్ జట్లతో పాటు ఏఆర్, హెడ్‌క్వార్టర్ జట్లు పాల్గొన్నాయని వివరించారు. గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తే అసలు విజయమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు, సమిష్టి భావన పెంపొందుతాయని అన్నారు. క్రికెట్‌పై బెట్టింగ్‌ల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. క్రీడలను కేవలం వినోదం, ఆరోగ్య పరిరక్షణ కోణంలోనే చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్బీ సీఐ జి. నారాయణ, ఎస్బీ–2 ఇన్‌స్పెక్టర్ ఎం. రాంబాబు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి. ప్రేమయ్య, ఆర్ఐలు మౌలుద్దీన్, ప్రదీప్, చీరాల 2 టౌన్ సీఐ శశికుమార్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక
# పాత జ్ఞాపకాలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు






**గురువుల సందేశాలతో ఉత్సాహంగా మారిన రీయూనియన్ వేడుకలు.**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 17::** గోకవరంలోని సూర్య ఫంక్షన్ హాలులో 2007–2008 విద్యా సంవత్సరంలో విద్యను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. దాదాపు 18 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ జీవిత ప్రయాణంలో బిజీగా ఉన్న స్నేహితులు ఎన్నో సంవత్సరాల తర్వాత మళ్లీ కలవడంతో సూర్య ఫంక్షన్ హాలు భావోద్వేగ క్షణాలకు వేదికైంది. ఒకరినొకరు చూసుకుని ఆనందంతో కౌగిలించుకోవడం, పాఠశాల రోజుల సరదా సంఘటనలను గుర్తుచేసుకుని నవ్వులు పూయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సమా వేశానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వారు చెప్పిన మాటలు పూర్వ విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపాయి. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా గురువులను, పాఠశాలను, స్నేహితులను మరవకూడదని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, మంచి ఆలోచనలు ఉంటే ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని ప్రోత్సహించారు. ఉపాధ్యాయుల సందేశాలను ఆసక్తిగా విన్న పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ జీవిత ప్రయాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది విద్యార్థులు మాట్లాడుతూ, "మా గురువులు చెప్పిన మాటలే ఈరోజు మా విజయాలకు బాటలు వేసాయి" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి అల్లరులు, తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను పంచుకున్నారు. పాత ఫోటోలను చూసుకుంటూ ఆనాటి రోజులను గుర్తుచేసుకుని నవ్వులు పూయించారు. కార్యక్రమంలో పాటలు, సరదా ఆటలు, ఫోటో సెషన్లు వంటి కార్యక్రమాలు సందడిగా సాగాయి. కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన పూర్వ విద్యార్థులు ఈ కలయికను జీవితాంతం గుర్తుండిపోయే మధుర అనుభూతిగా అభివర్ణించారు. ఈ కార్యాక్రమం లో (జి వి ఆర్ గారు, రాజశేఖర్ గారు, శ్రీహరి గారు, అర్జున్ గారు, పి ఎస్ ఎన్ రెడ్డి గారు, శుభాకర్ గారు, అప్పారావు గారు, వి ఎస్ ఆర్ గారు, కనకదుర్గ గారు పాల్గొన్నారు.) చివరగా అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగుతూ "స్నేహం ఎప్పటికీ చిరస్థాయే" అంటూ భావోద్వేగంగా ఒకరికి ఒకరు వీడ్కోలు పలికారు.

# కార్మికులు లేకున్నా జీతాలు నొక్కేసిన్రు?

**తొలగించిన వారి పేరుతో డ్రా**
**పారిశుధ్య విభాగంలో సరికొత్త దందా**
**బయోమెట్రిక్ హాజరు లేకుండానే వేతనాలు**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**
**పట్టించుకోని పాలకవర్గం**



**కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న బదిలీ కార్మికుల విషయంలో గత కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆ సమయంలో 65 మంది పని చేస్తున్నట్టు గుర్తించారు. ఆ మేరకు కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులు, తమ సమీప బంధువులు ఎవరు పని చేస్తున్నారో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అనంతరం ఆయా కార్మికుల పేర్లను తొలగించి, బదిలీగా పని చేస్తున్న వారి పేర్లను చేర్చి పనులు కొనసాగించారు. ఈ పక్రియలో 8 నుంచి 10 మంది విధులు నిర్వహించే స్థితిలో లేకపోవడం.. వారికి బదులుగా వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ రాకపోవడంతో వారిని విధుల నుంచి తప్పించారు. కాగా, అప్పటి నుంచి వారికి వేతనాలు అందించడం లేదు. కాగా, ఇటీవల కొత్తగా పారిశుధ్య అధికారులు ఆ పేర్లపై జీతాలను డ్రా చేసినట్టు తెలుస్తున్నది. వాస్తవానికి పారిశుధ్య కార్మికులకు బయోమెట్రిక్ విధానంలో హాజరు తీసుకొని, దాని ద్వారానే జీతాలు చెల్లిస్తారు. కానీ, తొలగించిన కార్మికుల జీతాలను మాత్రం మాన్యువల్‌గానే హాజరు పరిగణలోకి తీసుకొని డ్రా చేసినట్టు సమాచారం. గతంలో కార్మికులను తొలగిస్తే.. ఇప్పుడు వారి పేరిట జీతాలు ఎలా డ్రా చేశారన్న విషయంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారి స్థానాల్లో ఎవరినైనా తీసుకొని జీతాలు ఇస్తున్నారా..?, లేక తప్పుగానే నమోదు చేసి నొక్కేస్తున్నారా..? అన్న చర్చ బల్దియాలో సాగుతున్నది. ఈ వ్యవహారంలో భారీగానే ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పారిశుధ్య విభాగంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నా అటు ఉన్నతాధికారులు గానీ, ఇటు పాలకవర్గ సభ్యులు గానీ దృష్టి సారించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. దీంతో ఆ అధికారులు తమ ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు కార్పొరేటర్లే విమర్శిస్తున్నారు. వీరిపై ఇప్పటికే ఫిర్యాదులు, ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయినా, ఎక్కడా కనీస చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని వాపోతున్నారు. జిల్లా యంత్రాగం దృష్టి సారించి చర్యలు చేపడితే అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని చెబుతున్నారు.

# ధాన్యం కొనరు నిర్లక్ష్యం వీడరు

**కేంద్రాల్లోనే రాశులు**
**మందడికొడిగా సేకరణ.. రైతుల పడిగాపులు**
**తాలు, తప్ప పేరిట దోపిడీ.. నిండా మునుగుతున్న వైనం**
**తూకం వేసిన బస్తాలు మిల్లులకు తరలింపులో అలసత్వం**
**సిరిసిల్ల జిల్లాలో కొనుగోళ్లు అధ్వానం**
**236 సెంటర్లలో ఇదే తీరు**
**3 లక్షల మెట్రిక్ టన్నుల టార్గెట్‌లో ఇప్పటివరకు కొన్నది 41 శాతమే**

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ గాడి తప్పింది. ప్రభుత్వ పట్టింపులేమి.. అధికారుల నిర్లక్ష్యంతో సేకరణ పూర్తి అధ్వానంగా.. మందకొడిగా సాగుతున్నది. పలుచోట్ల సెంట ర్లకు ధాన్యం తెచ్చి నెల గడుస్తున్నా వెనువెంటనే కొనకపో వడం, మరోవైపు తూకం వేసిన బస్తాలు మిల్లులకు తరలిం పులో జాప్యంతో కేంద్రాల్లోనే ధాన్యం మూలుగుతున్నది. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు కేవలం 1,25,808 మెట్రిక్ టన్నులు కేవలం (41 శాతమే) పూర్తికావడం పరిస్థితికి అద్దంపడు తున్నది. మరోవైపు తప్ప, తాలు పేరిట అదనపు తూకం వేస్తూ దోపిడీ చేస్తుండడంతో రైతాంగం నిండా మునుగుతున్న పరిస్థితి కనిపిస్తుండగా, పట్టని ఉన్నతాధికారుల తీరు విమర్శలకు తావిస్తున్నది.

జిల్లాలో యాసంగిలో లక్షా 93 వేల 330 ఎకరాల్లో వరి సాగు చేశారు. మొత్తంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణను అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఐకేపీ 132, పీఏసీఎస్ 96, డీసీఎంఎస్ 1, మెప్మా 7 సెంటర్లు ఉండగా, కొనుగోళ్లు మొదలై నెల రోజులు దాటినా సేకరణలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ప్రక్రియ పూర్తిగా మందకొడిగా సాగుతున్నది. ఇప్పటి వరకు కేవలం లక్షా 25 వేల 808 మెట్రిక్ టన్నులు అంటే 41 శాతం మాత్రమే కొనుగోలు చేయడంతో సెంటర్లలోనే ధాన్యం పేరుకుపోతున్నది. ఈ నెలాఖరు వరకు ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తి చేయాల్సి ఉన్నా, క్షేత్ర స్థాయిలో ఆలాంటి పరిస్థితులు కనిపించడం లేదు.తెలంగాణ సమాచారం

**ఆది నుంచీ అలసత్వమే..**

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మొదటి నుంచీ నిర్లక్ష్యమే కనిపిస్తున్నది. కేంద్రాలకు ధాన్యం వచ్చినా సెంటర్లు ప్రారంభించకపోవడం, ప్రారంభించిన తర్వాత వెనువెంటనే కొనకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపులో జాప్యం చేయడం, తూకం వేసిన బస్తాలు ఎండకు బరువు తగ్గుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలు.. మండుటెండలతో నిత్యనరకం చూస్తున్నామని వాపోతున్నారు. మరోవైపు తాలు, తప్ప, తరుగు పేరిట ధాన్యంలో కోత పెడుతున్నారని మండిపడుతున్నారు. ఇక జిల్లాలోని పలు కేంద్రాల్లో లారీల కొరతతో రైతులే ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకోని ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తున్నారు. అయితే ధాన్యం కొను గోళ్లలో నిర్లక్ష్యంపై కొద్దిరోజులుగా కోనరావుపేట, ఇల్లంత కుంట, రుద్రంగి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, చందుర్తి పలు



మండలాల్లో రైతులు ధర్నాలు, ఆందోళనలు చేస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉండడంతో ఇటీవల ముఖ్యమంత్రి సైతం కొనుగోళ్లపై సమీక్షించడం పరిస్థితికి అద్దం పడుతున్నది. ఈ క్రమంలో కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు దీంతో రెవెన్యూ శాఖ అధికారులు సహా పోలీస్, రవాణా విభాగం అధికారులు కేంద్రాల బాట పడుతున్న పరిస్థితి ఉంది. మరో 13 రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి వస్తాయని వాతావరణ శాఖ సూచనతో ఆందోళన చెందుతున్న రైతుల్లో పలువురు దళారులకు అమ్ముకోవడం సర్కారు నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నది.

**20 రోజులు పడిగాపులు పడ్డా**

నేను ఎకరంన్నర భూమిలో వరి వేసిన. మూడు ట్రాక్టర్ల వడ్లు పండినయి. 20 రోజుల క్రితం రగుడులోని సెంటర్‌కు తీసుకవచ్చినం. వర్షంతో ధాన్యం పూర్తిగా తడిసింది. సెంటర్‌లోనే ఆరబెట్టుకున్నా. 20 రోజులకు సీరియల్ వచ్చింది. సగం వడ్లే 30 బస్తాలే జోకిర్రు. సగం వడ్లను గడ్డి తాలు ఉందని ఆపిన్రు. మళ్లీ ఆరబెట్టాలని చెప్పిర్రు. చానా రోజులు తిప్పలు పడితే ఆఖరికి మిగిలిన వడ్లు జోకిర్రు. కానీ లారీలు లేక బస్తాలు సెంటర్లనే ఆగినయి. నిన్ననే మిల్లుకు పోయినయి.

## చిగురుమామిడిలో కొనుగోలులో జాప్యం..
## రోడ్లపై ధాన్యం కుప్పలు



**చిగురుమామిడి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సక్రమంగా కొనుగోలు జరగకపోవడంతో రైతులు రోడ్లపైనే ధాన్యం కుప్పలతో నిరీక్షించాల్సి వస్తుంది. 15 రోజుల నుండి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు ఎదురు చూస్తున్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, రామంచ, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, ఇందుర్తి, సుందరగిరి, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో రైతులు ధాన్యాన్ని రోడ్లపై పోసి ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కొందరు నిర్వాహకులు హమాలీలతో కుమ్మక్కై వారికి అనుకూలమైన రైతులకు ధాన్యం కోనుగోలు చేయడం జరుగుతుందని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ఇందులో అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు కొనుగోలు కేంద్రాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ జిల్లా స్థాయి అధికారులను మచ్చిక చేసుకున్నాడని ఆరోపణలు వినబడుతున్నాయి.

## మహారాష్ట్రలో సిరిసిల్ల మున్సిపల్
## వైస్ చైర్మన్ దార్ల సందీప్ కు అరుదైన గౌరవం

**ఆత్మీయ సత్కారం చేసిన అఖిల భారత పద్మశాలీ సంఘం, భజరంగ్ ధళ్, ఎస్‌డీవీ ఫౌండేషన్ సభ్యులు**

**ఎంత ఎదిగినా మూలలను మర్చిపోను : మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్**

**రాజన్న సిరిసిల్ల** మహారాష్ట్రలోని భీవండిలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలుపొందడంతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈక్రమంలో తొలిసారిగా మహారాష్ట్రలోని భీవండిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తొలిసారిగా విచ్చేసిన సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ కు అక్కడితెలంగాణ ప్రజలు, పద్మశాలీసంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు.తెలంగాణ సమాచారం అనంతరం భీవండి అఖిల పద్మశాలీ సంఘం, భజరంగ్ దళ్ సభ్యులు, ఎస్‌డీవీ ఫౌండేషన్ సభ్యులు జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ స్థాయికి ఎదిగినా మన మూలాలను మర్చిపోకూడదని, పద్మశాలీ బిడ్డ ఈ స్థాయికి రావడం సంతోషంగా ఉంది అంటూ భీవండి సమాజం కురిపించిన ఈ ప్రేమ, చేసిన సన్మానం తన జీవితంలో మరిచిపోలేనిదని పేర్కొన్నారు. భీవండి అఖిల పద్మశాలీ సంఘం, బజరంగ్ దళ్, ఎస్‌డీవీ ఫౌండేషన్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుట్టపర్తి రామకృష్ణ, మల్లేశం, రాజేష్, కొంక మల్లేశం, రాజేశం, గాజేంగి రాజు, గడ్డం మహేందర్,లక్ష్మీనారాయణ, దేవయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అంగన్వాడీ టీచర్ల భర్తీ..
## కరీంనగర్ జిల్లా శిశు సంక్షేమ అధికారిని సరస్వతి



**చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల భర్తీని ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే భర్తీ చేయునున్నట్లు జిల్లా శిశు సంక్షేమ అధికారిణి మార్త సరస్వతి అన్నారు. చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 61 అంగన్వాడీ టీచర్లు 232 ఆయా పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆధారంగా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయున్నామని చెప్పారు. ముందుగా 61 అంగన్వాడీ టీచర్ల భర్తీ అనంతరం ఆయాల పోస్టులను పూర్తి చేస్తామని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లంబాడిపల్లి లో నిరుపయోగ ఉంటున్న నిరుపయోగంగా ఉంటున్న అంగన్వాడీ కేంద్రంలో రాబోయే విద్యా సంవత్సరానికి ఇన్‌చార్జి అంగన్వాడి టీచర్లతో అంగన్వాడీ కేంద్రాన్ని నడిపిస్తున్నామని, ఇందుకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి పేర్కొన్నారు. వీరి వెంట సీడీపీవో శ్రీలత, సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా, ఉప సర్పంచ్ నక్క ఓదేలు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, అనురాధ, ధనలక్ష్మి, వార్డు సభ్యులు ఉన్నారు.

## నంది మేడారంలో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై
## కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**త్వరితగతిన తూకం చేసి తరలించాలి**

**ఎప్పటికప్పుడు రైతులకు డబ్బులు చెల్లించాలని పార్టీ నాయకుల డిమాండ్**

**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై ఆగ్రహిస్తూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో తూకం చేయకుండా పేరుకుపోయిన ధాన్యం కుప్పలను వారు పరిశీలించారు. రైతులతో ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు తమ బాధలను బీఆర్ఎస్ నాయకులతో ఏకరువు పెట్టారు. రోజుల తరబడి దాన్యం కొనుగోళ్ల కోసం తాము ఎదురు చూస్తున్నామని వివరించారు. తేమ శాతం నిర్ధారణ అయినప్పటికీ కూడా ధాన్యం తూకం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ధాన్యం నింపడానికి గోనె సంచులు ఇవ్వడం లేదని రైతుల ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలును త్వరిగతన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షా కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం తడిచి రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కోతను విధిస్తున్నారని శ్రీధర్ విమర్శించారు. కోతలు లేకుండా వడ్ల కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం ప్యాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, మాజీ ఎంపీటీసీ మిట్ట తిరుపతి, పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి పులి నవీన్,నాయకులు దేవి రమణ, నేరేళ్ల లచ్చన్న, పుర గంగన్న, మందపల్లి శివయ్య, సాన సత్తయ్య, మిట్ట రాజయ్య, శ్రీమంతుల విజయ్, బొడ్డు నర్సయ్య,రమణవేణి మల్లేశం, మేకల బాలకుమార్, బొంతల నర్సింగం, యండి రహీం, బొంకురీ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,